మానేరు జనత
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక



# వక్రతుండాయ.. ఏకదంతాయ గౌరి తనయాయ ధీమహి

## విద్యానగర్ యందు విశేషంగా పూజలందుకుంటున్న మట్టి వినాయకుడు



- బ్రహ్మోత్సవాలను తలపిస్తున్న గణపతి నవరాత్రోత్సవాలు!
- సుమారు లక్ష భక్తులు దర్శించుకునేల కార్యక్రమాలు
- హిందూత్వ అధ్యాత్మికను చాటేల వినాయక అలంకరణ
- విశేంగా ఆకట్టుకున్న మహా రుద్రాభిషేకం, కృష్ణ లీల
- అత్యంత ప్రాధాన్యత సంతరించుకోనున్న లక్ష్మి కుబేర అలంకరణ
- హిందూ సంస్కృతి, భక్తి భావం వైపు యువత
- ఉమా పుత్ర కమిటి అధ్వర్యంలో ఘనంగా నవరాత్రోత్సవాలు

**వినాయక నవరాత్రోత్సవాలపై 'జనతా న్యూస్'ప్రత్యేక కథనం...**

వినాయకుడు,గణేశుడు, గణపతి, విఘ్నేశ్వరుడు హిందూ దేవులలో బాగా ప్రసిద్ధి గాంచి ఎక్కువ ప్రజలతో ఆరాధించబడే దేవుడు.ఏనుగు రూపంలో కనిపించే ఈ దేవుడు స్వరూపం భారతదేశంతో పాటు నేపాల్, శ్రీలంక, థాయ్ లాండ్,బాలి,బంగ్లాదేశ్ దేశాల్లోనూ.. భారతీయులు ఎక్కువగా నివసించే ఫిజి,మారిషస్, ట్రినిడాడ్,టుబాగో లాంటి దేశాల్లో ఎక్కువగా కనిపిస్తుంది. హిందువుల్లో ప్రధానంగా ఐదురకాలైన పంచాయతన సాంప్రదాయమున్నా వాటితో సంబంధం లేకుండా అందరూ గణపతిని ఆరాధించడం ప్రత్యేకత.గణేశుడి పట్ల భక్తి జైన,బౌద్ధమతాల్లోకి కూడా విస్తృతంగా వ్యాపించింది. గణేశుని అనేక విశేషణాలతో వర్ణించినప్పటికీ ఏనుగు ముఖం వల్ల ఆయనను సులభంగా గుర్తించవచ్చు.గణేశుడు ఆటంకాలను తొలగించేవాడిగా (విఘ్నేశ్వరుడు),కళలకు,శాస్త్రాలకు అధిపతిగా,బుద్ధికి, జ్ఞానానికి ఆరాధ్యుడిగా భావిస్తూ ప్రజలు పూజలు చేస్తుంటారు.పనులు ప్రారంభించేటపుడు కృతువుల్లో,పూజల్లో ప్రథమ పూజ గణపతికి చేస్తుంటారు.మానవ జీవితంలో విద్య ప్రారంభ సమయంలో చేసే అక్షరాభ్యాసంలో గణపతిని పూజిస్తారు.ఆయన పుట్టుక, లీలల గురించి అనేక పౌరాణిక గ్రంథాలు వివరిస్తున్నాయి.కరీంనగర్ పట్టణంలోని విద్యానగర్ యందు ఉమా పుత్ర ఉత్సవ కమిటీ అధ్వర్యంలో కోట సతీష్ అధ్యక్షతన మరికొంత మంది ప్రతినిధులు..ఓ సామాజిక ఆధ్మాత్మిక ఉద్యమంలా కొనసాగిస్తున్నారు.ఈ వినాయక నవరాత్రోత్సవాలపై 'జనతా న్యూస్'ప్రత్యేక కథనం...

3





## ప్రతిపక్షాలు బురద రాజకీయాలు మానాలి

సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

ఎల్ఎండీ సందర్శించిన నాయకుల

2



## దేశ ప్రతిష్టను దెబ్బతీస్తే ఊరుకోం

బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి

రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనానికి యత్నం..

2





## శాంతియుత వాతావరణంలో గణేశ్ నిమజ్జన వేడుకలు

- 16న వినాయక నిమజ్జనం
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- వేములవాడ గుడి చెరువు, ఇతర స్థలాల పరిశీలన


వేములవాడ-జనత న్యూస్ : భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణలో వినాయక నిమజ్జన ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. ఈ నెల 16న వేములవాడలో నిర్వహించే వినాయక నిమజ్జన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, మున్సిపల్ అధికారులతో కలసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ..వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వ సహకారం ఉంటుందని స్పష్టం

మిగతా 2 లో

## గురుకులంలో పీఈటీ వేధింపులు..

**బాధిత బాలికల ఆందోళన..**

ఫిజికల్ టీచర్ సస్పెండ్.. జిల్లా కలెక్టర్ సందర్శన



సిరిసిల్ల-జనత న్యూస్ : పీఈటీ తమను వేధింపులకు గురి చేస్తుందని ఆరోపిస్తూ సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ గిరిజన గురుకుల విద్యార్థులు రోడ్కెక్కారు. తమను అనవసరంగా కొడుతోందని, బాత్ రూం లలో వీడియోలు తీస్తోందని బాలికలు ఆందోళనలకు దిగారు. సిద్దిపేట రహదారిపై ఉదయం బైఠాయించి ఆందోళన చేపట్టడంతో, పోలీసులు అక్కడికి చేరుకుని విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సదరు పీఈటీ ఫోన్‌ను పోలీసులు పరిశీలించారు. తాము బాత్‌రూంలో ఉన్నప్పుడు

మిగతా 2 లో

# శాంతియుత వాతావరణంలో గణేశ్ నిమజ్జన వేడుకలు

**మొదటి పేజీ తరువాయి**

చేశారు. న్యాయస్థానం, పోలీస్ అధికారుల సూచనలను మండపాల నిర్వాహకులు, యువత, ప్రజాప్రతినిధులు పాటించి, సహకరించాలని కోరారు. ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో చేసుకోవాలని పిలుపునిచ్చారు. పోలీస్ శాఖ నిబంధన మేరకు రెండు సౌండ్ బాక్సులు పెట్టుకోవాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపల్, సెస్, మత్స్య, పోలీస్ తదితర శాఖల ఆధ్వర్యంలో చేపట్టే ఏర్పాట్లపై చర్చించారు. కావాల్సిన క్రేన్స్, జేసీబీలు, విద్యుత్ దీపాలు, నీటి సదుపాయం కల్పించాలని కమిషనర్ ను, సెస్ అధికారులను ఆదేశించారు. విగ్రహాలు వెళ్లే దారిలో తీగలు ఎత్తు పెంచి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు. అన్ని మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా నిర్ణీత సమయానికి తరలించి, సహకరించాలని కోరారు. మత్స్య శాఖ ఆధ్వర్యంలో సిబ్బందిని నియమించి లైఫ్ జాకెట్లు సమకూర్చాలని, ఎక్సైజ్, అగ్ని మాపక శాఖలు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని సూచించారు.



ప్రభుత్వ విప్ వెంట మున్సిపల్ చైర్ పర్సన్ రామ తీర్థపు మాధవి, వైస్ చైర్మన్ బింగి మహేష్, వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, ఆర్డీవో రాజేశ్వర్, రాజ రాజేశ్వర స్వామి దేవాలయ ఈఓ వినోద్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సంపత్ రెడ్డి, తహసిల్దార్ మహేష్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిబంధనల మేరకే పరిశ్రమల ఏర్పాటు

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

సిరిసిల్ల-జనత న్యూస్ : నియమ, నిబంధనలకు అనుగుణంగా జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సిరిసిల్ల కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో పరిశ్రమలు, ఆయా శాఖల ఉన్నతాధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తులు, ఇచ్చిన అనుమతులు, పెండిరగ్..తదితర అంశాలపై ఆరా తీశారు. ఏ ఏ కారణాలతో నిలిచిపోయాయో ఆయా శాఖల ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి వివిధ రకాల 45 పరిశ్రమలకు అనుమతి ఇచ్చామని కలెక్టర్ దృష్టికి జీఎం ఇండస్ట్రీస్ గణేష్ రాం తీసుకెళ్లారు. టీ ప్రైడ్ కింద సబ్సిడీ రుణాలు మంజూరుకు ఎస్సీలు 36, ఎస్టీలు 17, దివ్యాంగులు ఇద్దరు ఎంపిక కాగా, వారికి ఈ నెల 17న ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా అర్హత పత్రాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పీఎం విశ్వకర్మ స్కీమ్ పై సమీక్షించారు. సమావేశంలో ఇండస్ట్రీస్ ఏడీ భారతి, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, ఎల్డీఎం మల్లికార్జున్, డీటీఓ లక్ష్మణ్, జిల్లా ఇరిగేషన్ అధికారి అమరేందర్ రెడ్డి, సెస్ ఎండీ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న, డీటీసీపీఓ అన్సార్, లేబర్ ఆఫీసర్ నజీర్ అహ్మద్, డీటీడీఓ జనార్ధన్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఉచిత వైద్య శిభిరాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ లక్ష్మన్ కుమార్**

జగిత్యాల,జనత న్యూస్:సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమలను అరికట్టి వ్యాధుల బారిన పడకుండా చూసుకోవాలని ప్రభుత్వ విప్, ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.గురువారం ధర్మపురిలోనీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య,వ్యాధి నిర్ధారణ శిభిరాన్ని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్వరాలు ప్రబలుతున్న వేళ ప్రజలు ఆందోళన చెందకుండా గవర్నమెంట్ ఆసుపత్రికి వెళ్లి రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అన్ని ఆరోగ్య కేంద్రాలలో తగినన్ని మందులు రక్త పరీక్ష చేయు కిట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎక్కడైనా స్టాక్ తగ్గినట్లయితే మా దృష్టికి తీసుకు వచ్చినట్లయితే ప్రభుత్వంతో మాట్లాడి సరిపడినంత స్టాకును తెప్పిస్తానని హామీ ఇచ్చారు.జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ దోమలు అభివృద్ధి చెందకుండా తీసుకునే జాగ్రత్తలతో మలేరియా, డెంగీ, చికెన్ గున్యా వంటి కీటక జనిత వ్యాధుల నుండి రక్షించుకోవచ్చునని తెలిపారు. ప్రజలు బాధ్యతాయుతంగా తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రత పాటించాలన్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సమీయుద్దీన్ మాట్లాడుతూ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా మొదలగు పరీక్షలు ఉచితంగా చేసి మందులు సరఫరా చేస్తున్నామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు, జిల్లాలో ఇప్పటివరకు 230 డెంగ్యూ పాజిటివ్ గా నమోదు అయ్యాయని బాధితుల ఇంటి పరిసరాలలో 50 హౌసెస్ వరకు ఐరిస్ స్ప్రే చేయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సంఘీ సత్యమ్మ, వైస్ చైర్మన్ ఇందారపు రామయ్య, స్థానిక కౌన్సిలర్ అయ్యోరి వేణుగోపాల్, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఎన్ శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్లు, వైద్య సిబ్బంది ఎమ్మార్వో కృష్ణ చైతన్య ఎంపీడీవో రవీందర్, మున్సిపల్ కమిషనర్ గంగాధర్, పాల్గొన్నారు.

## రెండో రోజు కేంద్ర బృందం పర్యటన

**వరద ముంపు ప్రాంతాల్లో క్షేత్ర పరిశీలన**

ఖమ్మం-జనత న్యూస్ : ఇటీవలి భారీ వర్షాలు, వరదల కారణంగా జరిగిన నష్టాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలనకు వచ్చిన కేంద్ర బృందం గురువారం రెండో రోజు ఖమ్మం జిల్లాలో పర్యటించింది. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ అడ్వైజర్ కల్నల్ కెపి సింగ్ నేతృత్వంలో మహేష్ కుమార్, శాంతినాథ్ శివప్ప, ఎస్కె కుష్వాహ, నియాల్ కన్సన్, శశివర్ధన్ రెడ్డి లతో కూడిన కేంద్ర బృందం ముగ్గురు చొప్పున రెండు బృందాలు జిల్లాలో పర్యటించింది. మొదటి బృందం ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి రాజీవ్ గృహకల్ప, ఖమ్మం నగరంలోని కాల్వ ఒడ్డు బొక్కలగడ్డ, ప్రకాష్ నగర్ మున్నేరు బ్రిడ్జి, మోతీనగర్ ప్రాంతాల్లో పర్యటించగా..రెండో బృందం ఖమ్మం రూరల్ మండలం దానవాయిగూడెం, తల్లంపాడు-తెల్దారుపల్లి, తనగంపాడు, నగరంలోని ప్రకాష్ నగర్ లలో పర్యటించింది. భారీ వర్షాలు, వరదల కారణంగా జరిగిన నష్టాన్ని క్షేత్ర స్థాయిలో సభ్యులు పరిశీలించారు. ముంపు ప్రాంతాల్లో తిరుగుతూ, మున్నేరు ఉధృతిని, ప్రవాహం ఏ మేరకు వచ్చింది, ప్రవాహం ఎంత సమయం మేర నిలిచింది, నష్టం వివరాలను ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కేంద్ర బృందానికి వివరించారు. ఎం దెబ్బతిన్న ఇండ్లు, సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన కుటుంబాలను కేంద్ర బృందం కలిసి, జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గనులు, భూగర్భ ఖనిజాల శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ పర్యటించారు. భారీ వర్షాలు, వరదల విధ్వంసాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించినట్లు, ఫోటో ఎక్జిబిషన్ ద్వారా ఆ రోజు విలయం కళ్ళకు కట్టినట్లు అర్థం అవుతుందని తెలిపారు. జరిగిన నష్టాన్ని కేంద్ర





ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నట్లు కేంద్ర బృందానికి నాయకత్వం వహించిన కల్నల్ కే.పి. సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిలేష్ అగస్త్య, శిక్షణ సహాయ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ఠ, ఆర్డీవోలు జి. గణేష్, రాజేందర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాలో సహాయక చర్యలు ముమ్మరం

**బాధితులకు పూర్తి సాయిలో ప్రభుత్వ సాకారం**

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



ఖమ్మం-జనత న్యూస్ : జిల్లాలో ముంపు ప్రాంతాల ప్రజలకు సహాయ, పునరావాస చర్యలు వేగంగా చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. ఈ మేరకు గురువారం ప్రకటన విడుదల చేశారు. ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో ఇటీవలి భారీ వర్షాలు, వరదల కారణంగా 11, 16, 17, 28, 29, 30, 34, 35, 46, 47, 48, 59, 60 డివిజన్లలో తీవ్ర నష్టం వాటిల్లిందని ఆయన పేర్కొన్నారు. ఈ డివిజన్లలో 14 బృందాలను ఏర్పాటు చేసి, 9,292 కుటుంబాల సర్వే చేపట్టి, డాటా ఎంట్రీ పూర్తిచేసినట్లు ఆయన తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో స్వర్ణభారతి ఫంక్షన్ హాల్, దంసలాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, రామన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ మహిళా కళాశాల, జూబ్లీ క్లబ్ మొత్తం 5 చోట్ల రిలీఫ్ క్యాంపులు ఏర్పాటుచేసి, 7,700 మందిని అక్కడకు తరలించామని పేర్కొన్నారు. వారికి వసతితో పాటు, 9 రోజులపాటు భోజనం అందించామని తెలిపారు. 13 వైద్య శిబిరాల ఏర్పాటు చేసి ఫీవర్ సర్వే చేపట్టామని, ఉచిత వైద్య సేవలు, మందుల పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. 28 వేల కుటుంబాలకు నిత్యావసర వస్తువులు, బ్లాంకెట్లు, దుస్తులు ముంపు బాధితులకు పంపిణీ చేసినట్లు కలెక్టర్ వివరించారు. 14 బృందాలను ఏర్పాటు చేసి, దెబ్బతిన్న ఇండ్ల సర్వే చేపట్టామని, పారిశుద్ధ్య చర్యల పరంగా పటిష్ట ఏర్పాట్లు చేశామన్నారు. మొత్తం 980 పారిశుధ్య కార్మికులను ప్రభావిత ప్రాంతాల్లో పారిశుధ్య పనులకు చేపట్టాయని వివరించారు. ఖమ్మం నగరపాలక సంస్థ నుండి 650, గ్రేటర్ వరంగల్ నుండి 150, నల్గొండ నుండి 50, వివిధ గ్రామ పంచాయతీల నుండి 130 మంది ఇందులో ఉన్నారు. 37 జేసిబిలు, 60 ట్రాక్టర్లు, 59 వాటర్ ట్యాంకర్లు, 30 స్వచ్ఛ ఆటోలు పారిశుధ్య పనులకు వినియోగించినట్లు కలెక్టర్ తెలిపారు. ఫైర్ ఇంజన్ల ద్వారా రోడ్లు, ఇండ్లలోని బురద తొలగింపు ప్రక్రియ చేపట్టామని, త్రాగునీటి సరఫరా పునరుద్ధరణ వేగంగా పూర్తి చేశామని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకై బ్లీచింగ్ చల్లడం, కీమోఫాస్ స్ప్రే చేయడం, నీటి నిల్వల వద్ద ఆయిల్ బాల్స్ వెదజల్లుతున్నట్లు తెలిపారు. ముంపు ప్రాంతాల్లోని వరదల కారణంగా సర్టిఫికెట్లు, విలువైన పత్రాలు కోల్పోయిన వారికి అందజేయుటకు 8 ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి, సర్టిఫికెట్లు కోల్పోయిన వారినుండి దరఖాస్తుల స్వీకరణ బుధవారం నుండి చేపట్టామన్నారు. వారం రోజుల పాటు దరఖాస్తులు స్వీకరించి, రెండోవారంలో సబంధిత శాఖలచే సర్టిఫికెట్ల జారీకి చర్యలు చేపట్టనున్నట్లు ఆయన అన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ, ప్రజలు జాగ్రత్తలు తీసుకొని, ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.

## ప్రతిపక్షాలు బురద రాజకీయాలు మానాలి



కరీంనగర్-జనత న్యూస్ : ప్రాజెక్టులు పూర్తి స్థాయిలో నిండడం శుభపరిణామం అని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్ మానేరు డ్యాం సందర్శించి నీళ్లల్లో పూలు వదిలి సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ..గత కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో నిర్మించిన శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెకు, వరద కాలువ వల్లే మిడ్ మానేరు, లోయర్ మానేరు ప్రాజెక్టులు నిండాయని గుర్తు చేశారు. గత పాలకులు కాళేశ్వరం ప్రాజెక్టు నుండి చుక్క నీళ్ళ రాకున్నా ప్రజలను తప్పు దోవ పట్టించారని అన్నారు. రాబోయే వేసవిలో త్రాగు నీరుకు సాగు నీరుకు ఎటువంటి ఇబ్బంది ఉండదని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. కరీంనగర్ నగర అభివృద్ధి పై మంత్రులకు తమకు పూర్తి అవగాహన ఉందని, నిధుల విషయంలో మేయర్ సునీల్ రావు అవాకులు చవాకులు మాట్లాడుచున్నాడని ఆరోపించారు. గత అయిదు సంవత్సరాలుగా జరిగిన విధ్వంసం సంగతేందని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కొరివి అరుణ్ కుమార్, శ్రవణ్ నాయక్, సమద్ నవాబ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, పోరండ్ల రమేష్, జీడి రమేష్, దన్న సింగ్, ఖంరొద్దిన్, షబానా మహమ్మద్, ఊరడి లత, జ్యోతి రెడ్డి, మహాలక్ష్మి, రజితా రెడ్డి, మూల జైపాల్, మెరుగు స్వప్న, హస్తపురం తిరుమల, బషీర్, వెంకట్ రెడ్డి, అజ్మత్, జమాల్, ఇమామ్, మల్లిఖార్జున్, మాసుం ఖాన్, సాయి, భరత్, హనీఫ్ పాల్గొన్నారు.

## దేశ ప్రతిష్టను దెబ్బతీస్తే ఊరుకోం



కరీంనగర్-జనత న్యూస్ : దేశ ప్రతిష్టను దెబ్బతీసేలా మాట్లాడితే ఊరుకునేది లేదని, వెంటనే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రజలకు క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి. అమెరికా పర్యటనలో చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ కరీంనగర్ తెలంగాణ చౌరస్తాలో బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసే ప్రయత్నం చేయగా, పోలీసులు వారిని అడ్డుకున్నారు. బీజేపీ కార్యకర్తలు, పోలీసుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. అనంతరం గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ..అమెరికాలో రాహుల్ గాంధీ మాట్లాడిన మాటలు వింటుంటే అయన భారతీయుడేనా..? అన్న సందేహాలు కలుగుతున్నాయన్నారు. రాహుల్ గాంధీ విదేశీ పర్యటనకు వెళ్లిన ప్రతి సమయంలో భారత్ ను చులకన చేస్తూ అనేక అనేక వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. స్వార్థ రాజకీయాల కోసం భారతదేశాన్ని కించపరుస్తూ దేశ వ్యతిరేక శక్తులతో కలిసి రాహుల్ గాంధీ కుట్రలు చేస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తుందన్నారు. దేశ ప్రతిష్టతను దెబ్బ తీసేలా ఎవరు మాట్లాడినా ఊరుకునే ప్రసక్తి లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కన్న కృష్ణ, కళ్లెం వాసుదేవ రెడ్డి ,సీనియర్ నాయకులు వాసాల రమేష్, కార్పొరేటర్లు కోలగాని శ్రీనివాస్ ,బండ రమణారెడ్డి ,పెద్దపెల్లి జితేందర్, కాసర్ల ఆనంద్ ,గుజ్జేటి శివ ,ఎడమ సత్యనారాయణ రెడ్డి, జానపట్ల స్వామి, లక్ష్మారెడ్డి, రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్ నాంపల్లి శ్రీనివాస్ దండు కొమురయ్య , బొంతలకళ్యాణ్ చంద్ర , బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దురిశెట్టి సంపత్ , వాసు, రాజు పాల్గొన్నారు.

## గురుకులంలో పీఈటీ వేధింపులు..



**మొదటి పేజీ తరువాయి**

వీడియోలు తీస్తున్నారని, పీఈటీ జోష్ణపై తీవ్ర ఆరోపనలు చేయడంతో ఫోన్‌ను స్వాధీనం చేసుకుని ప్రిన్సిపల్‌కు హ్యాండోవర్ చేశారు. కాగా.. ప్రిన్సిపాల్ ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలిపడంతో వారు పీఈటీపై చర్యలకు ఆదేశించారు. దీంతో పీఈటీ జోష్ణను విధుల నుండి తొలగిస్తున్నట్లు ప్రిన్సిపల్ ప్రకటించారు. కాగా..విద్యార్థి సంఘాల ప్రతినిధులు గురుకుల పాఠశాల వద్దకు వచ్చి అధికారులను నిలదీశారు. పలు సందేహాలు వ్యక్తం చేశారు.

**గురుకులంను సందర్శించిన కలెక్టర్**

తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీలోని గిరిజన సంక్షేమ విద్యాలయాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించారు. పీఈటీతో ఇబ్బందులు ఎదురవుతున్నాయంటూ రోడ్డుపై విద్యార్థులు ఆందోళన చేయగా, కలెక్టర్ ఆదేశాల మేరకు డీఈఓ రమేష్ కుమార్ చేరుకొని, విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం కలెక్టర్ విద్యాలయానికి చేరుకొని వారితో మాట్లాడారు. ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని స్పెషల్ ఆఫీసర్, ప్రిన్సిపాల్ కు సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ సంఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపడుతామని ప్రకటించారు కలెక్టర్. కలెక్టర్ వెంట విద్యాలయం ప్రత్యేక అధికారి, డీసీఓ రామకృష్ణ, ప్రిన్సిపాల్ శకుంతల ఉన్నారు.


## 14 నుంచి ఎనీమియా నిర్ధారణ పరీక్షలు

***గర్భిణులు, బాలింతలు, పిల్లలకు టెస్టులు***

సిరిసిల్ల-జనత న్యూస్ : సిరిసిల్ల జిల్లా లోని మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలోని 587 అంగన్వాడి కేంద్రాల్లో నమోద్కైన గర్భిణులు, బాలింతలు, బాలికలు, పిల్లలకు ఎనీమియా నిర్ధారణ పరీక్షలు చేసేందుకు కార్యచరణ సిద్దం చేసినట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మి రాజం ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శాఖ, డీఆర్డీఓ, పంచాయతీరాజ్, విద్యాశాఖ సంయుక్తంగా ఈ ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ నెల 14, 17, 18, 19, 20 తేదీల్లో జిల్లాలోని సిరిసిల్ల, ఇల్లంతకుంట, గంభీరావుపేట, ముస్తాబాద్, తంగళ్ళపల్లి వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట, బోయినపల్లి, కోనరావుపేట, చందుర్తి, రుద్రంగి, వేములవాడ రూరల్, వేములవాడ అర్బన్ మండలాల్లో పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. సిరిసిల్ల ప్రాజెక్టు పరిధిలో మొత్తం గర్భిణులు, బాలింతలు, 0-6 ఏండ్ల లోపు పిల్లలు, 10-19 ఏండ్ల లోపు బాలికలు మొత్తం 34, 267 మంది ఉన్నారని, వేములవాడ ప్రాజెక్టు పరిధిలో మొత్తం గర్భిణులు, బాలింతలు, 0-6 ఏండ్ల లోపు పిల్లలు, 10-19 ఏండ్ల లోపు బాలికలు మొత్తం 20,009 మంది ఉన్నట్లు పేర్కొన్నారు.

# వక్రతుండాయా ..ఏకదంతాయా

# గౌరీ తనయాయ ధీమహి





కరీంనగర్,జనత న్యూస్:పట్టణంలోని విద్యానగర్ ప్యారిస్ లైన్ యందు నవారాత్రోత్సవాల్లో  ఏర్పాటుచేసిన మట్టి గణపతి మండపం భక్తలను విశేషంగా ఆకర్షిస్తుంది.గణపతి ప్రతిష్టాత్మన నుండి నిత్యం వివిధ అధ్యాత్మికత కార్యక్రమాలను ఏర్పాటుచేసి హిందూత్వ అచరానికి ఉన్న ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకువెళు_న్నారు ఉమా పుత్ర ఉత్సవ కమిటీ నిర్వహకులు. నవరాత్రులు అత్యంత భక్తి శ్రద్ధ,నిష్టతో గణేశుడిని ఆరాదించేల విన్నూతనంగా అధ్యాత్మికత కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.సుమారు లక్ష భక్తులు దర్శించుకునేల ప్రత్యేక కార్యాచరణ రూపొందించి నవరాత్రోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు ఉత్సవ కమిటీ నిర్వహకులు.ఇప్పటికే వేల మంది భక్తులతో పూజలందుకుని దర్శించుకోవడంతో పట్టణంలో ప్యారిస్ లైన్ గణపతి అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది.

**మంత్ర ముగ్దులను చేస్తున్న మండపం..**

ఈ గణేశ్ మండపాన్ని చూస్తే..ఇక్కడే ఇంకాసేపు ఉండి పోవాలనిపిస్తుంది ఎవరికైన. ప్రధానంగా ఉదయం, సాయంత్రం వేళల్లో ఎన్నో విశేషాలు ఇక్కడ చూసి తరించవచ్చు. మండప అవరణలో ప్రతీదీ ప్రత్యేకమే. ఇందులో ఏర్పాటు చేసిన ఒక్కో ప్రదర్శనలో ఒక్కో  సందేశం, అందులో నిమిడీ కృతమైన భక్తి భావం అన్ని వర్గాలనూ ఆకట్టుకుంటోంది. రోజుకో  విభిన్న ఆధ్యాత్మిక వేడుకను చూసేందుకు ఇక్కడి విద్యానగర్ వాసులే కాదు..జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు తరలి వస్తున్నారు. భగవద్గీత, రామాయణంలోని ముఖ్య ఘట్టాల్లోని కొన్ని అంశాలను ఈ ప్రదర్శనలో చూసి తరించాల్సిందే. ఇక్కడి మండప వాతావరణం భక్తులను మంత్ర ముగ్దులను చేస్తుంది. నగరంలోని విద్యానగర్ ప్యారీస్ లేన్ మండపంలోని వాలెంటీర్లు  భక్తులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు.

**మట్టి గణపతి ప్రతిష్టాపన..**

మట్టి గణపతుల వినియోగం పర్యావరణ పరిరక్షణకు ఎంతగానో సహాయపడుతోంది. పీవోపీ విగ్రహాలతో పోలిస్తే, మట్టి గణపతులు చాలా సహజమైనవి, ఎలాంటి రసాయనాలు లేకుండా, పూర్తిగా పర్యావరణ అనుకూలంగా ఉంటాయి.గణపతి విగ్రహాలను నిమజ్జనం చేసిన తర్వాత మట్టితో మళ్ళీ సృష్టి అవుతుంది, ప్రకృతికి ఎలాంటి హాని కలిగించదు. ఈ నేపథ్యంలో మట్టి గణపతుల వినియోగం మరింత విస్తృతం కావాలనే సదుద్దేశ్యంతో మట్టి ప్రతిమను ప్రతిష్టించడం శుభపరిణామం.

**మంచు లింగ స్థాపన..**

భక్తులకు అహ్లాదకరమైన వాతావరణ

అందించేల మండపాన్ని రూపకల్పన చేశారు ఉమా పుత్ర ఉత్సవ కమిటీ నిర్వహాకులు.మండపంలో ఏర్పాటుచేసిన మట్టి గణపతితో పాటు అమర్నాత్ మంచు లింగ తరహాలో లింగాన్ని స్థాపించారు.దీంతో భక్తులు అత్యధికంగా తరలించి వచ్చి దర్శించుకుంటున్నారు.ఆకు పచ్చని పైర్లు,గోమాత కృష్ణావతార లీలలు భక్తులను ప్రత్యేకంగా ఆకర్షిస్తున్నాయి.

**ఒక్కో రోజు..ఒక్కో అనుభూతి..**

రోజూ గణపతి పూజాది కార్యక్రమాలతో పాటు అధ్మాతిక సందేశాలు ఆకట్టుకుంటున్నాయి. మహా రుద్రాభిషేకం హైల్కెట్‌గా నిలిచింది. నేపాల్ ఖట్మండ్ సమీప ప్రాంతంలో తీసుకొచ్చిన రుద్రాక్షలతో పశుపతి లింగం, అమర్‌నాథ్ లోని మంచు శివలింగం, నవధాన్యాలతో గణపతి ప్రతిమ తయారు చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుండి రాత్రి వరకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి దర్శించుకున్నారు. మరో రోజు శ్రీ కృష్ణ లీలలు ఆకట్టుకోగా.. ఉంద్రాళ్లు, మొక్కజొన్న, తెల్ల జిల్లేడు, తమలపాకులు..ఇలా గణపతికి వివిధ న్కెవేద్యాలు సమర్పించి వేడుకలు నిర్వహించారు. కుభేర లక్ష్మి గణపతి అలంకరణ, కరెన్సీలతో మండపం ఆకర్శనగా నిలువనుంది.

**భారులు తీరుతున్న భక్తులు..**

అయా గ్రామాల్లో నిర్వహించే ఉత్సవాలకు(జాతరాలకు ) హాజరయ్యేవిధంగా భక్తులు దర్శించుకుంటున్నారు. గణపతికి ప్రత్యేక పూజలు చేయడానికి వస్తున్న భక్తులతో మండపం అవరణమంత రద్ది వాతావరణం నెలకొంది.పూజలు చేయడానికి భక్తులు క్యూలైన్ యందు అర్థరాత్రి దాటిన తర్వాత కూడ భారులు తీరడం విశేషం.

**ప్రాధాన్యతగా కుబేర లక్ష్మి గణపతి అలంకరణ ..**

వినాయ నవరాత్రోత్సవాల్లో ప్యారిస్ లేన్ యందు ఏర్పాటుచేసిన మండపంలో శ్రీ కుబేర లక్ష్మి గణపతి అలంకరణ అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది.మూడు రోజుల పాటు నిర్వహించనున్న కుబేర లక్ష్మి గణపతి అలంకరణలో వినాయకుడి ప్రతిమను కరెన్సీతో ప్రత్యేకంగా అలంకరించనున్నారు.

మండపంలో తలపెట్టిన అధ్యాత్మికత కార్యక్రమాలు..

**07-09-2024** శనివారం గణపతి పూజ కార్యక్రమం

**08-09-2024** ఆదివారం భజన %ఁ% ఆధ్యాత్మిక కథా కాలక్షేపం

**09-09-2024** సామవారం మహా రుద్రాభిషేకము

**10-09-2024** మంగళవారం మహా రుద్రాభిషేకము

**11-09-2024** బుధవారం ప్రత్యేక అలంకరణ

**12-09-2024** గురువారం ప్రత్యేక అలంకరణ, కృష్ణలీల, ఉంద్రాళ్లు,మొక్కజొన్న తెల్ల జిల్లేడు, తమలపాకులతో ప్రత్యేక అలంకరణ...

**13,14,15** వరకు శ్రీ కుబేర లక్ష్మి గణపతి అలంకరణ,కరెన్సీతో ప్రత్యేక అలంకరణ..





## ప్రజల్లో ఆధ్యాత్మిక, దేశ భక్తిని పెంచడమే లక్ష్యం

ప్రజల్లో ఆధ్యాత్మిక, దేశభక్తి పెంపొందించడంతో పాటు, సామాజిక సమైక్యత పెంపొందేందుకు కృషి చేస్తున్నాం. ఇందులో భాగంగా గణేశ్ నవరాత్రి ఉత్సవాలను వేదికగా మల్చుకుని  పలు వినూత్న కార్యక్రమాలు చేస్తున్నాం. భజన కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కథా కాలక్షేపం, పుష్పాలు, కరెన్సీ నోట్లతో అలంకరణ, కృష్ణలీల, మహా రుద్రాభిషేకం..లాంటి వినూత్న వేడుకలు నిర్వహించడమే కాకుండా భక్తులు ఆకట్టుకునేలా సందేశాలు కూడా ఇస్తున్నాం. మహాభారతం ద్వారా సామాజిక విలువల్ని ప్రపంచానికి అందించిన మహత్తరమైన దేశం మన భారతదేశం. తరతరాలుగా ఘనమైన వారసత్వంతో ముందుకు సాగుతున్న సంస్కృతీ సంప్రదాయాలు, పవిత్రమైన పండుగలు,  ఆచారాలు అందరూ పాటించేలా తవ వంతు కృషి చేస్తున్నాం.

- కోట సతీష్-అధ్యక్షుడు, ఉమాపుత్ర ఉత్సవ కమిటీ







మానేరు జనత
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in
Regional


# విద్యా ప్రమాణాల మెరుగుకు పటిష్ట చర్యలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పాఠశాలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు**

**అవేన్యూ ప్లాంటేషన్ లో నాటిన**

**మొక్కల సంరక్షణకు కార్యాచరణ**

**ఓదెల మండలంలో కలెక్టర్ విస్తృత పర్యటన**



ఓదెల,జనత న్యూస్: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఓదెల మండలంలో విస్తృతంగా పర్యటించారు.ఓదెల మండలం కనగర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, వెటర్నరీ హాస్పిటల్, పల్లె దవఖానాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేపట్టిన పనులను పరిశీలించిన కలెక్టర్ ప్రభుత్వం కల్పించిన మౌలిక వసతులను వినియోగించుకుంటూ విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలని , ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను కలెక్టర్ సూచించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ల్యాబ్ లో అవసరమైన అదనపు ఫ్యాన్ లైట్ సౌకర్యం వెంటనే కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.పల్లె దవాఖానాలో గ్రామంలోని వైరల్ జ్వరాలు గురించి అడిగి తెలుసుకున్న కలెక్టర్ గ్రామంలో పారిశుధ్య చర్యలు పకడ్బందీగా చేపట్టాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.మడక గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో వర్షపు నీరు నిలువకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లల ఎదుగుదలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని, పోషక లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన అదనపు పోషకాలు అందజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం ఓదెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,తహసిల్దార్ కార్యాలయం ఎంపీడీవో కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ప్రాథమిక విద్యా ప్రమాణాలను పరీక్షించిన కలెక్టర్ ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలైనా చదవడం రాయడం, గణితం వంటివి వచ్చేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఓదెల ఎంపీడీవో తిరుపతి, మండల పంచాయతీ అధికారి, పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ జగదీష్, ఏపీఎం,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలకు బాజాపా సభ్యత్వం అందించాలి

**కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి మహిపాల్ రెడ్డి**



ఇల్లంతకుంట జనతా న్యూస్ అన్ని వర్గాల ప్రజలకు భారతీయ జనతా పార్టీ సభ్యత్వం అందించాలని భాజపా కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని భాజపా కార్యాలయంలో మండల కన్వీనర్ దేశెట్టి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీని మారుమూల గ్రామాలకు సైతం తీసుకుపోవాలని అలాగే అన్ని వర్గాల నుండి కూడా మన పార్టీలో సభ్యత్వం చేపించాలని కోరారు గత పార్లమెంట్ ఎలక్షన్లలో ప్రజలు మన మీద ఉంచిన గౌరవాన్ని వమ్ము చేయకుండా చూడాలని వారి సమస్యలు ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు నాయకుల దృష్టికి తీసుకెళ్తూ సమస్యలు తీర్చాలని అన్నారు. అలా చేస్తేనే ప్రజలకు మనమీద నమ్మకం కలుగుతుందని అందుకే కార్యకర్తలు వారి వారి గ్రామాల్లో చురుకుగా వ్యవహరించి ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో మేకల మల్లేశం అమ్ముల అశోక్ , ముత్తక్క, మధుసూదన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, సాయిలు, శ్రీనివాస్, శ్రీకాంత్, కృష్ణ, స్వామి, శ్రీశైలం, వెంకటేష్, శ్రీహరి ,మహేందర్, అనిల్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## క్రీడలు కూడా చదువులో ఒక భాగమే

**ముగిసిన స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ : ఎంఈఓ బన్నాజీలి**



ఇల్లంతకుంట జనతా న్యూస్ విద్యార్థులకు చదువుతో పాటుగా క్రీడలు కూడా అవసరమేనని మండల విద్యాధికారి బన్నాజి అన్నారు. గురువారం ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో గాలి పెల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న బన్నాజి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటుగా క్రీడలు కూడా అవసరమేనని క్రీడలతో శారీరక మానసిక ఆరోగ్యం కలుగుతుందని దీంతో చదువులో కూడా చురుగ్గా ఉంటారని ఆయన అన్నారు. ఇల్లంతకుంట మండల స్థాయి క్రీడోత్సవాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గాలిపల్లిలో రెండు రోజులపాటు నిర్వహించడం జరిగింది. నిన్నటి రోజున బాలుర కు ఈరోజు బాలికలకు అండర్ 14 అండర్ 17 విభాగాలలో కబడ్డీ వాలీబాల్ ఖో ఖో మరియు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించగా సుమారు 250, బాలూరు 200 మంది బాలికలు పాల్గొనగా ఇందులో ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక చేయడం జరిగింది. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి మండలానికి మంచి పేరు తీసుకురావాలని మండల విద్యాధికారి బి బన్నాజి గారు కోరారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వేముల అశోక్ రెడ్డి, మండల ఎస్ జి ఎఫ్ కన్వీనర్ సిహెచ్ సంపత్ రావు, వ్యాయామ ఉపాధ్యాయులు సాన బాబు, సాబీర్, రాజు, రాధా రాణి, మామిడి శ్రీను తిరుపతి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కుట్రలో భాగంగానే కౌశిక్ రెడ్డి పై దాడి

**బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి**



ఇల్లంతకుంట జనతా న్యూస్ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై జరిగిన దాడి కాంగ్రెస్ పార్టీ కుట్రలో భాగంగానే జరిగిందని మండల బారాస పార్టీ అధ్యక్షుడు పల్లె నరసింహారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం రోజున ఎమ్మెల్యే అరికపూడి గాంధీ తన అనుచరులను వెంట వేసుకొని వచ్చి తోటి శాసనసభ్యుడిపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. అరికెపూడి గాంధీ నేను కాంగ్రెస్ లో చేరలేదు ఇంక బా రాస పార్టీలోనే ఉన్న అన్న మాటలకు. కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ శాంతియుతంగా రేపు ఉదయం అరికపూడి ఇంటికి వెళ్లి అతని ఇంటిపై బారాస జెండా ఎగురవేసి అతనికి పార్టీ కండువా కప్పి కేసీఆర్ దగ్గరికి తీసుకెళుతా నని శాంతియుతంగా అన్న మాటలకు తను కూడా అలాగే శాంతియుతంగా రాజకీయాల్లో దానికి మీ అభిప్రాయం చెప్పాలి కానీ సమాధానం చెప్పకుండా కౌశిక్ రెడ్డి పై వాడరాని భాష మాట్లాడుతూ దాడికి పాల్పడడం సిగ్గు చేటు అని ఇదంతా కాంగ్రెస్ పార్టీ కనుసన్నల్లోనే జరిగిందని ఆయన అన్నారు, కౌశిక్ రెడ్డి ని పోలీసులతో గృహనిర్బంధం చేసిన ప్రభుత్వం, అరికపూడి గాంధీని మాత్రం వందలాది అనుచరులతో కౌశిక్ రెడ్డి ఇంటిపైకి వెళ్ళి దాడి చేసేలా కాంగ్రెస్ పార్టీ ఉసిగొల్పిందని అన్నారు. అలా కాకుంటే అతను ఎలా వందలాది మందితో ఒక ఎమ్మెల్యే ఇంటి పైకి రాగలిగాడు అంటే అది ఎవరి కనుసన్నల్లో జరిగిందో ప్రజలందరికీ తెలుసన్నారు.పక్క ప్లాన్ ప్రకారమే ఈ దాడి జరిగింది.దాడి చేయడానికి కాకపోతే ముందుగానే టమాటాలు,గుడ్లు రాళ్లు ఎలా తెచ్చుకుంటారు. శాంతి భద్రతలు కాపాడటంలో ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫెయిల్ అయ్యాడు.ఒక శాసన సభ్యుడిపై జరిగిన దాడికి ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలి. దాడికి పాల్పడిన వారందరిపై కేసులు పెట్టి అరెస్ట్ చేయాలి. తెలంగాణలో ఇదివరకు లేని దాడుల సంస్కృతిని ఆజ్యం పోసి కాంగ్రెస్ తెలంగాణ లో రౌడీ రాజ్యం తేవాలనుకుంటుందా అని అన్నారు. బారాస పార్టీ బి ఫామ్ మీద గెలిచి కాంగ్రెస్ లో చేరిన అరికపూడి గాంధీ, తో పాటుగా మిగతా ఎమ్మెల్యేలు కూడా రాజీనామా చేసి మళ్ళీ ఎన్నికలో పోటీ చేయాలన్నారు. లేకుంటే రాబోయే రోజుల్లో న్యాయస్థానంలో, ప్రజాకోర్టులో మీకు శిక్ష తప్పదు అని తెలియజేశారు,

## ఘనంగా కొత్త శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

**వేడుకలలో భారీగా పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు**



చిగురుమామిడి జనత న్యూస్: చిగురుమామిడి వాస్తవ్యుడు,బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి 63వ పుట్టినరోజు వేడుకలు చిగురుమామిడి మండల బీఆర్ఎస్ అధ్యక్షులు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలకు మడలంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.2018 లో హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసి పార్టీ కనుమరుగయ్యే పరిస్థితి నుండి పార్టీ గాడిలో పెట్టి అటు పార్టీ కి, ఇటు కార్యకర్తలకి ఎల్లవేళలా అందుబాటులో ఉండి పార్టీ కి పెద్ద దిక్కాయ్యడని పలువురు నాయకులు కొనియాడారు. అత్యున్నత పదవులను సైతం లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్ర సాధకుడు,మాజీ సిఎం కేసీఆర్ సూచనలతో పార్టీ కి అత్యున్నత సేవలు అందిస్తూ... నియోజకవర్గంలో మచ్చ లేని నాయకులు గా శ్రీనివాస్ రెడ్డి ముద్ర వేసుకున్నారని వారు అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వం ఆసుపత్రి లో రోగులకు స్వీట్లు, పండ్లు పంచిపెట్టారు. తమ అభిమాన నాయకుడు నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని రాజకీయంగా, ఆర్థికంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆ లంభోదరుడి ఆశీస్సులు ఆయనపై ఉండాలని వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జంగ రమణరెడ్డి,మండల పార్టీ మాజీ అధ్యక్షులు రామోజు కృష్ణమాచారి, పార్టీ కార్యదర్శి మంకు శ్రీనివాస్ రెడ్డి, ప్రచార కార్యదర్శి బెజ్జంకిరాంబాబు,రైతు సమన్వయ సమితి మండల మాజీ అధ్యక్షులు పెనుకుల తిరుపతి, ఆర్గనైజింగ్ కార్యదర్శి ముక్కెర సదానందం,యువజన విభాగం అధ్యక్షులు తాటికొండ సందీప్ రెడ్డి, విద్యార్థి విభాగం అధ్యక్షులు బోయిని మనోజ్, సోషల్ మీడియా అధ్యక్షులు బొట్ల రవీందర్, మైనారిటీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాషా,బీసీ సెల్ అధ్యక్షులు అనుమాండ్ల సత్యనారాయణ,సింగిల్ విండో వైస్ ప్రెసిడెంట్ కరివేద మహేందర్ రెడ్డి,సర్పంచ్ ల ఫోరమ్ మాజీ అధ్యక్షులు జక్కుల రవీందర్, ఎంపిటిసి ల ఫోరమ్ మాజీ అధ్యక్షులు మిట్టపల్లి మల్లేశం, గ్రామశాఖ అధ్యక్షులు ఆకవరం మఠం శివప్రసాద్, శ్యామకుర సంపత్ రెడ్డి,మల్లేశం,సిరాజ్ పాషా,కత్తుల రమేష్,బిల్లా వెంకట్ రెడ్డి, కత్తుల రమేష్ యాల్ల జనార్దన్ రెడ్డి,రావుల ఎంకన్న, తిరుపతి రెడ్డి, బోయిని రమేష్, కో అప్షన్ మెంబెర్ మక్బుల్ పాషా, నాయకులు కిష్టారెడ్డి నరేందర్ రెడ్డి, ప్రభంజన్ రెడ్డి మరియు బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి అమానుషం

**ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్**



హుజురాబాద్ సెప్టెంబరు 12 జనతా న్యూస్: హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ తోపాటు ఆయన అనుచరులు దాడి చేయడం అమానుషమని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ అన్నారు. గురువారం హుజురాబాద్ లో ఆయన విలేకరులతో మాట్లాడారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలకు కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారని, దీనికి కక్ష కట్టిన కాంగ్రెస్ పార్టీ కౌశిక్ రెడ్డి పై దాడికి కుట్ర చేసిందని తీవ్రస్థాయిలో బండ ధ్వజమెత్తారు. హైకోర్టు తీర్పును అనుసరించి పార్టీ మారిన ఎమ్మెల్యేలపై స్పీకర్ వెంటనే అనర్హత వేటు వేయాలని ఆయన డిమాండ్ చేశారు. పట్టపగలు తన అనుచరులతో గూండాలతో రౌడీలతో గాంధీ వెళ్లి కౌశిక్ నివాసం పై దాడి చేస్తుంటే పోలీసు అధికారులు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కౌశిక్ పై దాడి వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. కౌశిక్ కు ఏం జరిగినా ప్రభుత్వం ముఖ్యమంత్రి బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ విధానాలను ఎండగడుతున్న విలేకరులు, సామాజికవేత్త, సోషల్ మీడియా కార్యకర్తలు, ప్రతిపక్ష నాయకుల పై దాడులకు ఒడిగట్టుతోందని ఆయన మండిపడ్డారు. కౌశిక్ రెడ్డి ని గృహ నిర్బంధం చేసి గాంధీని రోడ్లపైకి పోలీసు అధికారులు ఎందుకు అనుమతించారని ఆయన ప్రశ్నించారు. కచ్చితంగా ఒక వ్యూహం ప్రకారం కుట్ర ప్రకారం కౌశిక్ ఇంటిపై దాడి జరిగిందని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన అన్నారు. ఒకవైపు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా, మరోవైపు దొంగ దారిన ఎమ్మెల్యేలను చేర్చుకొని కాంగ్రెస్ పార్టీ కాపటం నాటకాలు ఆడుతుందని మండిపడ్డారు. కౌశిక్ రెడ్డి పై దాడిని ప్రజలు గమనిస్తున్నారని, కచ్చితంగా ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తారని ఆయన పేర్కొన్నారు.

## నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా నిర్వహించాలి

**ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్లు**



మానకొండూర్/ కొత్తపల్లి-జనత న్యూస్ : గణేశ్ నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని మండపాల నిర్వాహకులను కోరారు కరీనగర్ జిల్లా అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్. నిమజ్జనం చేసే మానకొండూర్, కొత్తపల్లి చెరువులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. గీతాభవన్ చౌరస్తా, రాంనగర్, పద్మనగర్ మీదుగా చింతకుంట, తిరిగి కోర్టు, ఎస్ ఆర్ ఆర్ కళాశాల, రేకుర్తి మీదుగా కొత్తపల్లి చెరువు వరకు ఊరేగింపు నిర్వహిస్తారన్నారు. నిమజ్జనం రోజున తీసుకునే చర్యలు, విధుల గురించి పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మున్సిపల్ ఛైర్మన్ రుద్ర రాజు, ఆర్డీవో మహేశ్ కుమార్, ఇతర అధికారులున్నారు.

## సీతారాం ఏచూరి మృతికి పలువరి సంతాపం

కరీంనగర్-జనత న్యూస్ : సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల పలువురు సంతాపం తెలిపారు. కరీంనగర్ జిల్లాలోని సీపీఎం, సీపీఐ నాయకులతో పాటు ఇతర పార్టీల నేతలు, సంఘాల ప్రతినిధులు సంతాపం ప్రకటించారు. ఈ మేరకు వేరు వేరు ప్రకనటలో తమ సంతాపాన్ని తెలిపారు నాయకులు. ఏచూరి మృతి మృతి దేశానికి, వామపక్ష ఉద్యమానికి తీరని లోటని సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి ,సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు పేర్కొన్నారు. ఏచూరి మరణం దేశానికి తీరని లోటని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి, నగర కార్యదర్శి గుడికందుల సత్యం తెలిపారు. ఆయన ఆర్థికవేత్త, సామాజిక కార్యకర్త అని కొనియాడారు. హైదరాబాదులో పదవ తరగతి చదివి ఉత్తమ విద్యార్థి సంఘం నాయకునిగా పనిచేసి, అంచలంచెలుగా ఎదిగి, నాలుగు దఫాలుగా రాజ్యసభ సభ్యునిగా, కేంద్ర కమిటీ సభ్యునిగా పొలిటి బ్యూరో సభ్యునిగా పని చేశారన్నారు.

## ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగులకు ఓపిఎస్ ను అమలు చేయాలి



ఇల్లంతకుంట జనాతా న్యూస్ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగులకు సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి వెంటనే ఓ పి ఎస్ విధానాన్ని అమలు చేయాలని ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం రోజున ఇల్లంతకుంట మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రంలో జరిగిన కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే సి పి ఎస్ విధానాన్ని రద్దుచేసి మ్యానిఫెస్టోలో పెట్టిన ప్రకారం ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని ఓ పి ఎస్ ను అమలు చేయాలని కోరుతూ నేడు ఇల్లంతకుంట కాంప్లెక్స్ సమావేశాలలో పాల్గొన్న ఉపాధ్యాయులు సంతకాలు చేయడం జరిగింది. కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానంతో ఉద్యోగులకు ఎలాంటి భరోసా లేదని అందుకే రాష్ట్ర ప్రభుత్వం కాంట్రిబ్యూటరీ పెన్షన్ ను రద్దు చేసి పాత పెన్షన్ (ఓ పి ఎస్) స్కీంని పునరుద్ధరించాలని ఉద్యోగ ఉపాధ్యాయులందరూ ముక్తకంఠంతో కోరుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి హరిందర్ రెడ్డి, రామలింగారెడ్డి, శ్రీనివాస్ వంశీ క్రిష్ణ ఎల్లేశ్వరం , సుద్దాల రమేష్, అవునూరి సరోజ, మల్లెంకి స్రవంతి, లలిత తదితరులు పాల్గొన్నారు


## ఇష్ట రాజ్యాంగ ఇసుక రవాణా



జనత న్యూస్ బెజ్జంకి : బెజ్జంకి మండలం గాగిల్లాపూర్ గ్రామంలోని మోయ తుమ్మెద వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా పట్టపగలే పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో మాఫీయాదారులు మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలకు అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు.ఇదంతా అధికారులు, పోలీస్ సిబ్బంది, టాస్క్ ఫోర్స్ పోలీసులు మానవత్వం అనే పేరును జోడించి ట్రాక్టర్లను వదిలిపెడుతున్న తీరు ఆశ్చర్యానికి గురి చేస్తుందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా మానవత్వం పేరుతో మాఫీయదారులు యదేచ్ఛగా సాగిస్తున్న ఇసుక రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా విరసిల్లుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు.ఇప్పటికైనా పోలీసులు నిద్ర మత్తును వీడి మాఫీయదారులకు వత్తాసు పలకకుండా బాధ్యతగా విధులు నిర్వర్తించి ప్రజల్లో వస్తున్న అరోపణలకు దీటుగా వ్యవహరించాలని గుర్తించుకుంటే బాగుంటుదని పలువురు సూచిస్తున్నారు.

## భూ ఆక్రమణల పై కఠిన చర్యలు

**అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్**



పెద్దపల్లి,జనత న్యూస్: జిల్లాలోని ప్రభుత్వ భూములు,చెరువు శిఖం భూములలో జరిగిన భూ ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సంభందిత అధికారులతో భూ ఆక్రమణల పై సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ మండలాల వారీగా ప్రభుత్వ భూములు,చెరువు శిఖం భూములు, నాలాల పై జరిగిన ఆక్రమణలను గుర్తించి నివేదిక అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ భూములు, చెరువు శిఖం భూములు,నాలాలను ఆక్రమించి ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణాలను వెంటనే తొలగించాలని, ఇప్పటికే జరిగిన నిర్మాణాలపై నివేదిక రూపొందించి చట్ట ప్రకారం వాటిపై సైతం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా వినాయక శోభయాత్ర నిర్వహించాలి

**సీపీ అనురాధ అధికారులకు ఆదేశాలు**





సిద్దిపేట,జనత న్యూస్: శాంతియుత ప్రశాంతమైన వాతావరణంలో వినాయక శోభయాత్ర నిర్వహించాలని సీపీ అనురాధ అధికారులను ఆదేశించారు.గురువారం కమిషనరేట్ కార్యలయంలో సీపీ అనురాధ వినాయక నిమజ్జనం, మిలాద్ ఉన్ నబీ సందర్భంగా జిల్లాలో ఉన్న పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.సర్కిల్ వారిగా ఎన్ని వినాయకులు ఉన్నాయి ఎప్పుడెప్పుడు నిమజ్జన కార్యక్రమ వివరాలు,బందోబస్తు, చెరువులు కుంటల వద్ద జరుగుతున్న ఏర్పాట్లపై సంబంధిత ఏసీపీలను,ఇన్స్పెక్టర్లను సీఐలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శాంతియుత ప్రశాంతమైన వాతావరణంలో వినాయక నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలి. వివిధ డిపార్ట్మెంట్ అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలి. ప్రతి చెరువు కుంటల వద్ద ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.వినాయక నిమజ్జనం శోభయాత్ర రూట్ మ్యాప్ వెళ్లే రూటును ప్రతి అధికారి సందర్శించాలి. వినాయక నిమజ్జనం జరిగే చెరువులను కుంటలను తప్పకుండా సందర్శించాలని సూచించారు. నిమజ్జనం జరిగే మూడు రోజులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలి. ప్రజలెవరూ సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దని తెలిపారు.ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని సూచించారు. వినాయక శోభయాత్రలో డీజే లను అనుమతించవద్దని హెచ్చరించారు.వినాయక మండపాల ఆర్గనైజర్లు, కార్యవర్గ సభ్యులతో నిమజ్జన కార్యక్రమం నిమజ్జన కార్యక్రమానికి పోలీసులు తీసుకుంటున్న చర్యల గురించి తెలియపరచాలని సూచించారు. మిలాద్ ఉన్ నబీ సందర్భంగా మజీద్ ల వద్ద తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.28న జాతీయ లోక్ అదాలత్ ఉన్నందున ఇప్పటికే ఐడెంటిపై చేసిన కేసులలో కక్షిదారులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి ఎక్కువ కేసులు డిస్పోజల్ చేయాలని సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, ఏఆర్ అడిషనల్ డీసీపీలు రామచంద్రరావు,సుభాష్ చంద్రబోస్,ఏసీపీలు మధు, పురుషోత్తం రెడ్డి, సతీష్, రవీందర్, యాదగిరి, శ్రీనివాస్,ఎస్బీ ఇన్స్పెక్టర్ కిరణ్, శ్రీధర్ గౌడ్,సీసీఆర్బీ ఇన్స్పెక్టర్లు రామకృష్ణ, కమలాకర్, ఇన్స్పెక్టర్లు, సీఐలు,ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## దేశ అభివృద్దే నరేంద్ర మోడీ లక్ష్యం



జనత న్యూస్ బెజ్జంకి : బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం బెజ్జంకి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కొలిపాక రాజు అధ్యక్షతన మండల కేంద్రంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కొలిపాక రాజు మరియు బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి లు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ నిస్వార్థంగా దేశ అభివృద్ధికి కృషి చేస్తున్నారని ప్రధాని లక్ష్యం దేశ అభివృద్దే అని అన్నారు. నరేంద్ర మోడీ అంకుటిత దీక్ష ను చూసిన దేశయువత బిజెపి వైపు చూస్తుందని దానికి నిదర్శనమే! బిజెపి సభ్యత్వాల నమోదు, కేవలం ఎనిమిది రోజుల్లోనే 2 కోట్ల కొత్త సభ్యత్వాలు నమోదు కావడం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి నాయకులు సొల్లు అజయ్ వర్మ, మండల ఉపాధ్యక్షులు కొత్తపేట రామచంద్ర, గైన రాజు, దొమ్మాటి రాములు, పట్టణ అధ్యక్షులు సంఘ రవి, మండల నాయకులు గంప రవికుమార్, సాన వేణు, రావుల బాల్ రెడ్డి, రావుల రాజిరెడ్డి, ఒగ్గు కనకయ్య, శీలం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గాంధీపై సీఎం రేవంత్ ఫైర్?

**గాంధీని ఎందుకు అనుమతించారు?**

హుజురాబాద్, సెప్టెంబర్ 12 జనతా న్యూస్: హైదరాబాదులో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నివాసం వద్ద చోటు చేసుకున్న ఘటనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ.. కౌశిక్ రెడ్డి నివాసానికి వెళ్తున్నట్టు తెలిసినప్పటికీ పోలీసులు ఎందుకు చోద్యం చూశారని ఆయన మండిపడినట్టు సమాచారం. కౌశిక్ రెడ్డి ఇటీవల కావాలనే ఫిరాయింపు ఎమ్మెల్యేలపై ఆరోపణలకు దిగుతున్నాడు.. ఇది బిఆర్ఎస్ పార్టీ మైండ్ గేమ్ లో భాగం.. అలాంటప్పుడు వారి మైండ్ గేమ్ లో ఎందుకు భాగమయ్యారని ఆయన అన్నట్టు తెలుస్తోంది. ఒకవైపు హైకోర్టు తీర్పు వచ్చింది.. మరోవైపు స్పీకర్ కోర్టులో బంతి ఉంది.. అలాంటప్పుడు తొందరపడి ఎందుకు కౌశిక్ నివాసం పై దాడి చేశారు? బిఆర్ఎస్ పార్టీ ఈ విషయమై ప్రజల్లో సానుభూతిని పొందే అవకాశం ఉంది. బిఆర్ఎస్ పార్టీని.. మీరే తట్టి లేపుతున్నారు.. ఇలాంటి చర్యలకు ఇకముందు దిగవద్దు.. ప్రతిపక్ష పార్టీ కవ్వింపు చర్యలకు స్పందించవద్దు.. అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించినట్టు తెలుస్తోంది. ఇలాంటి సంఘటనల ద్వారా కాంగ్రెస్ పార్టీని బీఆర్ఎస్ పార్టీ భవిష్యత్తులో ఇరుకునపెట్టే అవకాశం ఉందని, మునిసిపల్ ఎన్నికలు, గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో.. పార్టీని కాపాడుకోవాలంటే ఇలాంటి సంఘటనల పట్ల స్పందించకపోవడమే మంచిదని ఆయన అభిప్రాయపడినట్లు సమాచారం. పార్టీ మారినప్పుడు ప్రతిపక్ష నేతలు విమర్శలు చేస్తారు.. అది వాళ్ళ ధర్మం.. దానికి రెచ్చిపోయి.. మన కంట్లో మనమే వేలు పెట్టుకుని పొడుచుకుంటే ఎలా? .. కౌశిక్ ఇంటిపై దాడి ఘటనతో.. ప్రతిపక్షాలకు విమర్శలు చేసే అవకాశాన్ని మనమే ఇచ్చినట్టు అయింది అని ఆయన అన్నట్టు తెలుస్తోంది. ఇదిలా ఉంటే.. అరికెపూడి గాంధీని పోలీసులు అరెస్టు చేసి అనంతరం విడుదల చేశారు.

# గురుకుల పాఠశాలను కలెక్టర్ తనిఖీ





జగిత్యాల,జనత న్యూస్: ధర్మపురి మండలం మగ్గిడి గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ గురువారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.తరగతి గదులను, వంటశాలను, స్టోర్ రూం ను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.నాణ్యమైన భోజనాన్ని రోజు వారి మెను ప్రకారం అందించాలని ఆదేశించారు.కాంపౌండ్ వాల్ మరమత్తులను వెంటనే చేయాలని అధికారులను ఆదేశించారు.పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండే చూస్తూ టాయిలెట్లను శానిటేషన్ చేయించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని ప్రిన్సిపాల్ ని కలెక్టర్ ఆదేశించారు.షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కె.రాజ్ కుమార్,ఎమ్మార్వో,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

### మాత శిశు కేంద్రం తనిఖీ..

మాత శిశు కేంద్రం ఆస్పత్రిని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.ఆస్పత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు పలు వార్డులను కలెక్టర్ సందర్శించి వైద్యులకు పలు సూచనలు చేశారు. ప్రతి రోజు ఎన్ని ఓపీలు చూస్తున్నారు అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి వైద్య సేవలను,ఆసుపత్రిలోని ఎమర్జె కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఓపి సేవలను నిరంతరం గా అందుబాటులో ఉంచాలని సూచించారు.డాక్టర్లు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలి అని ఆదేశాలు ఇచ్చారు.ఆయా వార్డులలోని రోగులతో ముచ్చటిస్తూ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు, శుభ్రమైన మంచినీరు అందిస్తున్నారా, వైద్యులకు సూచించారు. సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా మరియు ఇతర వ్యాధుల పట్ల అప్రమత్తమై పేషెంట్లకి ఇబ్బంది కలుగకుండా వైద్య సేవలు కల్పించాలని ఆదేశించారు.ఆసుపత్రి ప్రాంగణంలో పరిశుభ్రతను పాటించాలని ఇంచార్జ్ని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో,డాక్టర్లు,ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవలో యువత ముందుండాలి

*జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష*

*భారతదేఖో ఆధ్వర్యంలో యూత్ ఫెలోషిప్ లర్నింగ్ ప్రోగ్రాం ముగింపు*



పెద్దపల్లి,జనత న్యూస్: యువత సమాజసేవలో ముందు ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని ట్రినిటీ ఫార్మసీ కళాశాలలో భారత్ దేఖో అనే స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన యూత్ ఫెలోషిప్ లర్నింగ్ ప్రోగ్రాం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ చదువుకుంటున్న యువత సమాజసేవలో భాగస్వామ్యం కావాలన్నారు. యువకులు నివసిస్తున్న గ్రామాల్లోని బడి ఈడు పిల్లలకు ప్రతి వారం ఒక రోజు లేదా రెండు రోజులు కొంత సమయం కేటాయించాలని తెలిపారు. గ్రామంలో ప్రాథమిక విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల కోసం వివిధ రకాల అభ్యాసన కృత్యాలు నిర్వహించి చిన్నపిల్లల అభ్యాసన లేని సామర్థ్యాన్ని తొలగిస్తూ వారితో మమేకమై విద్య పట్ల, పాఠశాల పట్ల సానుకూల దృక్పథం ఏర్పడే విధంగా యువత కృషి చేయాలని తెలిపారు.భారతదేఖో స్వచ్ఛంద సంస్థ చేపట్టిన లర్నింగ్ ఫెలోషిప్ కార్యక్రమంలో 60 మంది డిగ్రీ చదివే విద్యార్థిని విద్యార్థులు స్వచ్ఛందంగా వాలంటరీ తీసుకుని ఎన్నుకున్న గ్రామాలలో పాఠశాలలోని విద్యార్థులకు వివిధ రకాల అభ్యసన సామర్థ్యాలు చేయించడానికి సిద్ధం చేసిన భారత్ దేఖో స్వచ్ఛంద సంస్థకు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ అధికారి డాక్టర్ పిఎం షేక్, భారత్ దేఖో స్వచ్ఛంద సంస్థ సభ్యులు అసరా అబిజిత్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతతో ఎన్.సీ.డీ సర్వే నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**వైద్య పరీక్షల ఫలితాలు త్వరితగతిన టీ-హబ్ ద్వారా అందజేయాలి**

**నాన్ కమ్యూనికబుల్ డిసిసెస్ సర్వే, టీ-హబ్ నిర్వహణ పై సంబంధిత అధికారులతో రివ్యూ**

పెద్దపల్లి,జనత న్యూస్: జిల్లాలో జరుగుతున్న ఎన్.సి.డి సర్వే నాణ్యతతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నాన్ కమ్యూనికబుల్ డిసిసెస్ సర్వే, టీ-హబ్ నిర్వహణ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న ఎన్.సి.డి సర్వే నాణ్యతతో నిర్వహించాలన్నారు.ప్రజల బీపీ, షుగర్ లెవెల్స్ సరిగ్గా పరీక్షించి నమోదు చేయాలని తెలిపారు.ప్రతి సబ్ సెంటర్ పరిధిలో ఎన్.సీ.డీ. సర్వే పరిధిలో లక్ష్యాలను నిర్దేశించి అనుగుణంగా ఇంటింటి సర్వే జరుగుతుందా లేదా పరిశీలించాలని తెలిపారు.ఎన్.సీ.డీ.సర్వే నాణ్యతను ఆకస్మికంగా వైద్యాధికారులు తనిఖీ చేసి ర్యాండం క్వాలిటీ చెకప్ చేపట్టాలని సూచించారు.తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ ద్వారా నిర్వహించే వైద్య పరీక్షలకు ఫలితాలు త్వరితగతిన వచ్చే విధంగా చూడాలని తెలిపారు.టీ- హబ్ దగ్గర అందించే శాంపిల్స్ కు గంటన్నర వ్యవధిలో ఫలితం అందజేయాలన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్ల నుంచి వచ్చే శాంపిల్స్ అదే రోజు ఫలితం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ప్రోగ్రాం అధికారి రాజమౌళి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రణాళికాబద్దంగా గణేష్ నిమజ్జనం ఏర్పాటు చేయాలి

**అదనపు కలెక్టర్ జీవీ.శ్యామ్ ప్రసాద్ లాల్**

**ముఖ్యమైన పాయింట్ల వద్ద గజ ఈతగాళ్లు, ఫైర్ సర్వీస్ సిబ్బంది**

**సెప్టెంబర్ 16న వైభవోపేతంగా వినాయక నిమజ్జనం**

**వినాయక నిమజ్జనం ఏర్పాట్ల పై అధికారులతో సమీక్ష**



పెద్దపల్లి,జనత న్యూస్: జిల్లాలో గణేష్ నిమజ్జనం కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా నిర్వహించడానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వినాయక చవితి సందర్భంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీగా చర్యలు తీసుకావాలన్నారు.జిల్లాలోని ప్రతి మున్సిపాలిటీ, మండల స్థాయిలో గణేష్ నిమజ్జనాల నిర్వహణపై పోలీస్,రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు సమన్వయ సమావేశాలు నిర్వహించుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకుని గణేష్ విగ్రహం నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకుని నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.వినాయక నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణా శాఖ అధికారి సర్టిఫై చేయాలని, ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన మేర బందోబస్తు ఏర్పాటు చేయాలని, గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టు దిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాట్లు చేయాలని సూచించారు.జిల్లాలో సెప్టెంబర్ 16న వినాయక నిమజ్జనం నిర్వహిస్తున్న దృష్ట్యా ముఖ్యంగా పెద్దపల్లి పట్టణంలో ఎల్లమ్మ చెరువు, గోదావరిఖని బ్రిడ్జి,మంథని,సుల్తానాబాద్ ప్రాంతాలలో ఎక్కువ సంఖ్యలో విగ్రహాలు వచ్చే నేపథ్యంలో ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని సూచించారు.గణేష్ నిమజ్జనానికి మంచినీరు , విద్యుత్,పారిశుధ్యం,మెడికల్,లైటింగ్ సౌకర్యాలు వుండేలా చూడాలన్నారు.గణేష్ నవరాత్రులు ముగించి నిమజ్జనం చేసే సందర్భంలో అగ్ని మాపక శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ప్రతి నిమజ్జన స్థలం వద్ద అందుబాటులో వుండాలన్నారు.వినాయక నిమజ్జనం కొరకు వాహనాలకు ఇబ్బందులు కల్గకుండా రోడ్లపై గుంతలను పుడ్చి నిమజ్జనం సమయంలో సీరియల్ నెంబర్ గా రూట్ మ్యాప్ కేటాయించాలన్నారు.నిమజ్జన ప్రదేశాలలో గతంలో కంటే అధిక సంఖ్యలో గజ ఈతగాళ్ళను అందుబాటులో ఉంచాలని జిల్లా మత్స్య శాఖ అధికారికి సూచించారు.వినాయక నిమజ్జన స్థలాల వద్ద భారీ క్రేన్లు ఏర్పాటు చేయాలని అన్నారు. వినాయక నిమజ్జనానికి నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని, ప్రతి నిమజ్జన స్థలం వద్ద అదనపు ట్రాన్స్ ఫారంలు, పవర్ జేనరేటర్లను ముందు జాగ్రత్త కింద అందుబాటులో ఉంచాలని , వినాయక నిమజ్జన సమయంలో విద్యుత్ తీగల సమస్య ఉత్పన్నం కాకుండా అవసరమైన చర్యలను తీసుకోవాలని అదనపు కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.నిమజ్జనం చేసే ప్రదేశాలలో అవసరం మేరకు బారీకేడ్లు ఏర్పాటు చేయాలని, వైద్య శిభిరాలను, ఫస్ట్ ఎయిడ్ కిట్స్ తో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా జిల్లా వైద్యాధికారి చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డీవో హనుమా నాయక్,ఏసీపీలు , రమేష్,కృష్ణ,జిల్లా అధికారులు,గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు,సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మానేరు
# జనత
తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక

12.09.2024 గురువారం thursday | సంపుటి (Volume): 09 సంచిక (Issue) : 155 | పేజీలు : 8 Pages : 8 | వెల: 5 | Published from : Rangareddy, Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahbubnagar, Medak, Nizambad,

సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..
ఔత్సాహికులు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్

## ఇషాన్ కిషన్ సూపర్ సెంచరీ



.. వివరాలు 4లో

# రణరంగం



## అరెకపూడి, కౌశిక్ రెడ్డి మధ్య జెండా జగడం

- పార్టీ ఫిరాయింపులపై ఇద్దరి మధ్య మాటల యుద్ధం
- గాంధీ ఇంటికెళ్లి బీఆర్ఎస్ జెండా ఎగరేస్తానన్న కౌశిక్..
- ఆయన విల్లాకు వెళ్లిన గాంధీ, ఆయన అనుచరులు
- టమాటాలు, కోడిగుడ్లతో దాడి, కిటికీలు, కుండీలు ధ్వంసం..
- ప్రతిగా చెప్పులు విసిరిన బీఆర్ఎస్ కార్యకర్తలు
- గంటన్నరపాటు హైటెన్షన్.. గాంధీ అరెస్టు, విడుదల..
- సైబరాబాద్ కమిషనరేట్‌కు హరీశ్, కౌశిక్.. ఫిర్యాదు
- గాంధీపై కేసు నమోదు చేయాలని బైఠాయింపు..
- వారిని అరెస్టు చేసి కేశంపేట తీసుకెళ్లి వదిలిన పోలీసులు
- ఇది ప్రభుత్వ దాడి.. పోలీసుల వైఫల్యం: హరీశ్‌రావు..
- నేడు గాంధీ ఇంటిని ముట్టడిస్తాం: కౌశిక్
- ప్రాంతీయ విభేదాలు సృష్టిస్తున్న కౌశిక్: అరెకపూడి..



పార్టీ ఫిరాయింపుపై రచ్చ రచ్చ! ఎమ్మెల్యేల మధ్య మాటల యుద్ధం! ఓ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఇంటికి పార్టీ మారిన మరో 'బీఆర్ఎస్' ఎమ్మెల్యే! అక్కడ హై టెన్షన్ వాతావరణం! ఆయన అరెస్టు.. విడుదల! సీనులోకి మరికొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు! సైబరాబాద్ పోలీసు కమిషనర్ కార్యాలయం వద్దా తీవ్ర ఉద్రిక్తత! అక్కడ బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్టులు! వెరసి.. ఫిరాయింపులు, 'జెండా వివాదం' ఎమ్మెల్యేల మధ్య తీవ్రస్థాయి లొల్లికి దారి తీసింది! శేరిలింగంపల్లి రణరంగంగా మారింది.



జనత న్యూస్ హైదరాబాద్, సెప్టెంబరు 12 : ప్రజా పద్దుల కమిటీ (పీఏసీ) చైర్మన్‌గా ఇటీవల శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని నియమించిన విషయం తెలిసిందే. అయితే, ప్రతిపక్ష ఎమ్మెల్యేకు ఇవ్వాల్సిన ఆ పదవిని బీఆర్ఎసకు రాజీనామా చేసి కొన్ని రోజుల కిందట కాంగ్రెసలో చేరిన గాంధీకి ఎలా ఇస్తారని బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. ఇందులో భాగంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బుధవారం తీవ్రంగా స్పందించారు. "పార్టీ ఫిరాయించిన పది మంది ఎమ్మెల్యేలకు సిగ్గు, శరం ఉంటే స్పీకర్ నిర్ణయానికి

మిగతా 2 లో



## ప్రాంతీయ విమాన అనుసంధాన పథకం

### ప్రజలకు చేరువగా పౌరవిమానరంగం

### ప్రధాని నరేంద్ర మోడీ

**జనత న్యూస్ న్యూఢిల్లీ,సెప్టెంబర్12 :** భారత పౌర విమానయాన రంగం ప్రగతి పట్ల ప్రధాని నరేంద్ర మోడీ సంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రాంతీయ విమాన అనుసంధాన పథకంతో విమాన ప్రయాణం సామాన్యులకు సైతం చేరువైందని తెలిపారు. పౌర విమానయానంపై జరుగుతున్న రెండవ ఆసియా

మిగతా 2 లో

## తెలంగాణ విమోచనపై రేవంత్ వెనకడుగు

### ఎవరికి భయపడి ఈ నిర్ణయం తీసుకున్నారు

### కెసిఆర్‌కు నీకు తేడా లేదని రుజువయ్యింది

### సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ కేంద్రమంత్రి బండి



జనత న్యూస్ హైదరాబాద్,సెప్టెంబర్ 12 : తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహంచడంలో రేవంత్ రెడ్డి భయపడుతున్నారని కాంగ్రెస్ ప్రజా పాలనపై కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎవరికి

మిగతా 2 లో

## బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అత్యాచార ఘటనలు



ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటోంది ఘాటుగా విమర్శలు గుప్పించిన రాహుల్

.. వివరాలు 2లో



## బతకడానికి వచ్చినోళ్ల ఓట్లతోనే బీఆర్ఎస్‌కు సీట్లు

- కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలకు కేసీఆర్, కేటీఆర్, హరీశ్ జవాబు చెప్పాలి
- వాళ్లే అలా మాట్లాడించి ఉంటే.. కేసీఆర్ క్షమాపణ చెప్పాలి..
- లేదంటే కౌశిక్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి: రేవంత్

జనత న్యూస్ న్యూఢిల్లీ, సెప్టెంబరు 12 : "బతకడానికి వచ్చినావు.. నీవేందీ?" అంటూ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దూషించడంపై సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలకు కేసీఆర్, కేటీఆర్, హరీశ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. "వాళ్లు చెబితే కౌశిక్‌రెడ్డి మాట్లాడాడో? వాళ్లే మాట్లాడించారో? కేసీఆరే చెప్పాలి. వాళ్లే చెప్పి కౌశిక్ రెడ్డితో అలా మాట్లాడిస్తే కేసీఆర్ క్షమాపణ చెప్పాలి. సొంతంగా

మిగతా 2 లో



## హైకోర్టులో తెలంగాణకు ఊరట

### విద్యుత్ కొనుగోళ్ల బిడ్‌లో పాల్గనేలా ఆదేశం

బీఆర్ఎస్ హయాంలో చత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఊరట లభించింది.

జనత న్యూస్ హైదరాబాద్,సెప్టెంబర్12 : విద్యుత్ కొనుగోళ్లకు సంబంధించి బకాయిల చెల్లింపుపై గత కొంతకాలంగా వివాదం కొనసాగుతోంది. బకాయిలు చెల్లించకపోవడంతో

మిగతా 2 లో

## కమ్యూనిస్టు దిగ్గజం సీతారాం ఏచూరి కన్నుమూత

కొంతకాలంగా శ్వాసకోశ ఇన్ఫెక్షన్లతో బాధపడుతున్న సీతారాం ఏచూరి

ఎయిమ్స్ లో చికిత్స పొందుతూ ఈ మధ్యాహ్నం తుదిశ్వాస విడిచిన వైనం

వామపక్ష శ్రేణుల్లో విషాదం

**వామపక్ష దిగ్గజం, సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి (72) కన్నుమూశారు. కొంతకాలంగా శ్వాసకోశ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన... ఢిల్లీలోని ఎయిమ్స్ లో చికిత్స పొందుతూ ఈ మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు.**

శ్వాసకోశ ఇన్ఫెక్షన్ కారణంగా సీతారాం ఏచూరి ఆగస్టు 19న ఎయిమ్స్ లో చేరారు. గత కొన్ని రోజుల నుంచి ఆయన ఆరోగ్య పరిస్థితి క్షీణిస్తూ వస్తోంది. ఎయిమ్స్ వైద్యులు ఆయనకు వెంటిలేటర్ అమర్చి చికిత్స అందిస్తున్నారు. సీతారాం ఏచూరి 1952 ఆగస్టు 12న చెన్నైలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు కల్పకం, సర్వేశ్వర సోమయాజులు ఏపీలోని కాకినాడకు చెందినవారు. చెన్నైలో పుట్టిన సీతారాం ఏచూరి హైదరాబాద్ లో విద్యాభ్యాసం చేశారు. ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో బీఏ ఎకనామిక్స్

మిగతా 2 లో



## సెల్ఫ్ హెల్ప్ గ్రూపు పథకానికి ప్రారంభం

### మహిళలను కోటీశ్వరులుగా మారుస్తాం: సీతక్క



జనత న్యూస్ ములుగు, సెప్టెంబర్12 : రాష్ట్రంలోని కోటి మహిళలను కోటీశ్వరులుగా మార్చడానికి మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించడంతో

మిగతా 2 లో

# హై టెన్షన్!





మొదటి పేజీ తరువాయి

ముందే రాజీనామా చేయాలి. లేదంటే ఆ పది మందికి చీరలు, గాజులు కొరియర్ చేస్తా.. వేసుకొని తిరగండి" అని వ్యాఖ్యానించారు. తాను కాంగ్రెసలో చేరినట్లు అప్పట్లో స్వయంగా చెప్పిన గాంధీ ఇప్పుడు దేవుడి కండువా కప్పుకొన్నానని మాట మారుస్తున్నాడని, ఆయన తమ పార్టీ సభ్యుడే అయితే తెలంగాణ భవన్‌కు రావాలని డిమాండ్ చేశారు. లేకపోతే, గురువారం ఉదయం 11 గంటలకు ఆయన ఇంటికి వెళ్లి బీఆర్‌ఎస్ కండువా కప్పుతానని, ఆయన ఇంటిపై పార్టీ జెండా ఎగురవేసి, తెలంగాణ భవన్‌కు తీసుకెళ్తామని చెప్పారు. ఈ నేపథ్యంలో, ఉదయం ఏడు గంటలకే కౌశిక్ ఇంటి వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆయనను హౌజ్ అరెస్ట్ చేశారు.

**గేటును విరగ్గొట్టి.. తలుపులు నెట్టి..**

తన ఇంటికి వచ్చి జెండా ఎగరేస్తానని కౌశిక్ రెడ్డి వ్యాఖ్యానించడంపై గురువారం ఉదయం అరెకపూడి గాంధీ తీవ్రస్థాయిలో స్పందించారు. తన ఇంటి ముందు కుర్చీ వేసుకుని కూర్చుని మీడియాతో మాట్లాడారు. రాయలేని పదజాలంతో కౌశిక్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. "నేను బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేనని అసెంబ్లీలో స్పీకర్ ప్రకటించారు. కౌశిక్ రెడ్డిలాంటి కోవర్టులకు నా గురించి మాట్లాడే అర్హత లేదు. 11 గంటలకు నా ఇంటికి వచ్చి జెండా ఎగుర వేస్తానన్నాడు. రాకపోతే 12 గంటలకు నేనే నీ ఇంటికి వస్తా. పార్టీలో చేరి భ్రష్టు పట్టించింది కాక పాత ముఖ్యమంత్రిని నాశనం చేశావు. కాంగ్రెస్ నుంచి కొంతమందిని తీసుకొచ్చి బీఆర్‌ఎసలో జాయిన్ చేస్తానని చెప్పావు. ఓ దుర్మార్గుడు నా ఇంటిపై జెండా ఎగరవేస్తానని అంటే ఊరుకుంటానా!? నా ఇంటిపై జెండా ఎగుర వేస్తానంటే ఎగుర వేయించుకునేందుకు సిద్ధంగా లేము. చేతులు కట్టుకుని కూర్చోలేదు. నువ్వో.. నేనో తేల్చుకుందాం.. ధైర్యం ఉంటే రా..! లేకపోతే నేనే వస్తా" అని సవాల్ విసిరారు. ఇది బీఆర్‌ఎసకు, తనకు మధ్య యుద్ధం కాదని, కౌశిక్‌కు తనకు మధ్యనని స్పష్టం చేశారు. ఎన్నికల్లో తనను గెలిపించకపోతే చనిపోతానని బ్లాక్ మెయిల్ చేసి ఎమ్మెల్యేగా గెలిచిన కౌశిక్ రెడ్డిలాంటి కోవర్టులకు తన గురించి మాట్లాడే అర్హత లేదని మండిపడ్డారు. కేసీఆర్‌కే తాను సమాధానం చెబుతానని, కౌశిక్ వంటి ఇజ్జత్ లేని వాళ్లకు జవాబు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. పది నిమిషాల్లో రాకపోతే తానే కౌశిక్ ఇంటికి వెళతానని అన్నారు. అన్నట్లుగానే మధ్యాహ్నం 12 గంటలకు 20 వాహనాల కాన్వాయ్‌లో తన అనుచరులతో కొండాపూర్‌లోని కొల్లా విల్లాసలో ఉంటున్న కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లారు. దీంతో, కౌశిక్ ఇంటి వద్ద భద్రతను మరింత పెంచారు. మధ్యాహ్నం 12.30 గంటలలోపు కౌశిక్ రెడ్డి ఇంటికి గాంధీ, ఆయన అనుచరులు చేరుకున్నారు. పోలీసులు వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఇరు వర్గాల మధ్య తోపులాటలు, వాగ్వాదాలు జరిగాయి. కొంతమంది గేటును విరగ్గొట్టి, ప్రవేశ ద్వారానికి చెందిన తలుపులను తెరిచేందుకు ప్రయత్నించారు. విల్లాస్ బయట ఉన్న పెద్ద గేటును బద్దలు కొట్టి గాంధీ అనుచరులు లోపలికి వెళ్లారు. కానీ, వారు కౌశిక్ రెడ్డి దగ్గరకు వెళ్లనీయకుండా పోలీసులు కట్టడి చేశారు. అదే సమయంలో కౌశిక్, ఆయన అనుచరులపై గాంధీ అనుచరులు కోడిగుడ్లు, టమాటాలతో దాడి చేశారు. కొంతమంది రాళ్లతో ఆయన ఇంటి కిటికీ అద్దాలు, పూలకుండీలు పగులకొట్టారు. దీనికి ప్రతిగా బీఆర్‌ఎస్ కార్యకర్తలు, కౌశిక్ రెడ్డి అనుచరులు వారిపై చెప్పులు విసిరారు. సైబరాబాద్ పోలీసులు ఎట్టకేలకు గాంధీని అరెస్ట్ చేసి నార్సింగి పోలీసు స్టేషన్‌కుతీసుకెళ్లారు. ఆ తర్వాత స్టేషన్ బెయిల్‌పై విడుదల చేశారు.

**కౌశిక్ వర్సెస్ పోలీసులు**

కౌశిక్ రెడ్డి ఇంటిపై జరిగిన దాడిని ఖండిస్తూ మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్, కౌశిక్ రెడ్డి, ఇతర ఎమ్మెల్యేలు సైబరాబాద్ పోలీసు కమిషనరేట్‌కు వెళ్లారు. తన ఇంటిపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలంటూ కౌశిక్ రెడ్డి సైబరాబాద్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. బెడ్‌రూం కిటికీ బద్దలు కొట్టి తనపై దాడికి యత్నం చేశారని ఆరోపించారు. దాడికి యత్నించిన గాంధీ, ఆయన అనుచరులపై హత్యాయత్నం, దోపిడీ వంటి కేసులు నమోదు చేయాలని కోరారు. ఆ సమయంలో ప్రేక్షక పాత్ర పోషించిన మాదాపూర్ ఏసీపీ, ఇన్‌స్పెక్టర్, గచ్చిబౌలి ఇన్‌స్పెక్టర్లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పోలీసులతో దురుసుగా ప్రవర్తించారు. దీంతో, కౌశిక్ రెడ్డి, పోలీసుల నడుమ తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. అడ్డుకోబోయిన పోలీసులపైకి వేలెత్తి చూపిన కౌశిక్ రెడ్డి.. జాగ్రత్త అంటూ హెచ్చరించారు. వెంటనే కలగజేసుకున్న హరీశ్ రావు.. ఆయనను సముదాయించి పక్కకు పంపించారు. అనంతరం ఆయన పోలీసులతో మాట్లాడారు. గాంధీ అనుచరులపై హత్యాయత్నం కేసు పెట్టాలని, వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఎఫ్ఐఆర్ కాపీ ఇచ్చే వరకు ఇక్కడే ఉంటామని తేల్చి చెప్పారు. రాత్రి ఏడు గంటల వరకూ అక్కడే బైఠాయించారు. దాంతో, తమ విధులకు ఆటంకం కలిగిస్తున్నారంటూ కేసు నమోదు చేసిన పోలీసులు హరీశ్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, వివేకానందతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు.

**అర్ధరాత్రి హరీశ్ బైఠాయింపు**

అరెస్ట్ చేసిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల తరలింపు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. దాదాపు మూడు గంటలపాటు రంగారెడ్డి జిల్లాలో హైడ్రామా నడిచింది. వారిని తొలుత నాటకీయ పరిణామాల మధ్య తలకొండపల్లికి.. అక్కడి నుంచి కేశంపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తమను ఇంత దూరం ఎందుకు తీసుకొచ్చారో చెప్పాలంటూ హరీశ్ తదితరులు పోలీసు స్టేషన్లోనే బైఠాయించారు. వివాదానికి కారకుడైన గాంధీపై కేసు పెట్టి అరెస్ట్ చేసే వరకు ఇక్కడ నుంచి కదిలేది లేదని భీష్మించారు. కాగా, తోపులాటలో హరీశ్ భుజానికి గాయమైంది. ఆయన చెయ్యి నొప్పితో బాధపడుతున్నట్లు కనిపించింది. చివరకు, డీజీపీ హామీతో హరీశ్ ఆందోళన విరమించారు. కేశంపేట పోలీసు స్టేషన్ నుంచి విడుదలైన తర్వాత హరీశ్ విలేకరులతో మాట్లాడుతూ.. కౌశిక్ ఇంటిపై దాడి చేసిన వారిపై 307 కింద క్రిమినల్ కేసు పెడతామని డీజీపీ హామీ ఇచ్చారని, బేషరతుగా ఇంటికి వెళ్లాలని చెప్పారని, అందుకే ఆందోళన విరమించామని చెప్పారు. మరోవైపు, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు మాగంటి గోపీనాథ్, బండారి లక్ష్మారెడ్డి, వివేకానంద, సంజయ్, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, మాజీ స్పీకర్ మధుసూదనాచారిలను మరో వాహనంలో తలకొండపల్లికి తీసుకొచ్చారు. అక్కడ భారీగా మోహరించిన బీఆర్‌ఎస్ కార్యకర్తలు నినాదాలు చేయడంతో 20 నిమిషాల అనంతరం తలకొండపల్లి నుంచి వారిని నగరం వైపు తీసుకెళ్లారు. బీఆర్‌ఎస్ శ్రేణులు అడుగడుగునా అడ్డుకోవడంతో అర్ధరాత్రి కేశంపేట, తలకొండపల్లిల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. షాద్‌నగర్ బైపాస్ మీదుగా కేశంపేట్ తరలిస్తుండగా ఎక్లాసఖాన్‌పేట వద్ద నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నేతలు హరీశ్ ఉన్న పోలీస్ వాహనాన్ని అడ్డుకొని ఆందోళన చేశారు. రోడ్డుకు అడ్డుగా జేసీబీ పెట్టి పోలీసు వాహనాలను అడ్డుకున్నారు. వాహనం అద్దాలను పగులగొట్టారు.

# బతకడానికి వచ్చినోళ్ల ఓట్లతోనే బీఆర్‌ఎస్‌కు సీట్లు

మొదటి పేజీ తరువాయి

మాట్లాడి ఉంటే అతణ్ని పార్టీ నుంచి సస్పెండ్ చెయ్యాలి. అయినా బతకడానికి వచ్చినవాళ్లు ఓట్లేస్తేనే బీఆర్‌ఎసకు సిటీ(హైదరాబాద్)లో అన్నీ సీట్లు వచ్చాయి" అని వ్యాఖ్యానించారు.

గురువారం ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో తెలుగు మీడియాతో రేవంత్ ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. బీఆర్‌ఎసలో చిల్లరగాళ్లు, బ్రోకర్లు చేరినందుకే కేసీఆర్ దగ్గరికి వెళ్లేందుకు తనకు మనసు రావడం లేదని అరికెపూడి గాంధీ అంటున్నారని తెలిపారు. "ధర్నాలు చేయొద్దు. ఎక్కడి నుంచి వచ్చారు?" అని గతంలో కేసీఆర్ ఆంధ్రవారిని ఉద్దేశించి అన్న మాటలనే ఇప్పుడుకౌశిక్ రెడ్డి అంటున్నారని ధ్వజమెత్తారు. గాంధీకి పీఏసీ పదవి ఇవ్వడంలో తప్పేమీ లేదని.. గతంలో కూడా ఇతరులను పీఏసీలో నియమించిన సందర్భాలు ఉన్నాయని చెప్పారు. బీఆర్‌ఎసకు తాము ఓనర్లమయినందున ఆ స్థానంలో తామే ఉండాలని హరీశ్ భావిస్తున్నారని ఆరోపించారు. 2018-23 మధ్య కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉంటే.. అక్బరుద్దీన్ ఒవైసీని పీఏసీ చైర్మన్‌గా ఎలా నియమించారని రేవంత్ ప్రశ్నించారు. 2014లో టీడీపీలో 15 మంది ఎమ్మెల్యేలున్నా బీఏసీకి ఎర్రబెల్లిని రానిచ్చారని, తనను అనుమతించలేదని.. ఎర్రబెల్లి పార్టీ మారినప్పుడు టీడీపీ ఫ్లోర్ లీడర్‌గా తనను నియమించాలంటూ చంద్రబాబు లేఖ ఇచ్చినా నాటి సభాపతి పట్టించుకోలేదని గుర్తుచేశారు.

కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై స్పీకర్ నాలుగు వారాలలో నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు ఇచ్చిన తీర్పును తాను అధ్యయనం చేయలేదని చెప్పారు. ప్రభుత్వాన్ని పడగొడతామని బెదిరింపులు చేసినందుకే ఇటువంటి సమస్యలు వస్తున్నాయని.. అలా పడగొట్టే అవకాశం లేకపోతే తమకొచ్చే ప్రమాదం ఏమీ ఉండదని అన్నారు. ఏ పార్టీ వాళ్లు ఆ పార్టీలోనే ఉండాలని అంటే తనకొచ్చిన ఇబ్బందేమీ లేదని, కేసీఆర్ లక్కీనెంబర్ అయిన 66మంది ఎమ్మెల్యేల బలం కాంగ్రెసకు ఉందని చమత్కరించారు.

బీఏసీలో అన్ని పార్టీలకూ తాము అవకాశం ఇచ్చామని, కాంగ్రెసకు తరఫున నలుగురు ఉంటే బీఆర్‌ఎస్ నుంచి ఆరుగురిని, సీపీఐ, బీజేపీ, ఎంఐఎం నుంచి ఒక్కొక్కరిని చేర్చుకున్నామని చెప్పారు. కౌన్సిల్‌లో తమకు మెజారిటీ లేనందువల్ల బీఆర్‌ఎస్ నుంచి ముగ్గురిని తీసుకున్నామని, ఆ పార్టీకి తామేమీ లోటు చేయలేదన్నారు.

## తెలంగాణ విమోచనపై రేవంత్ వెనకడుగు

మొదటి పేజీ తరువాయి

భయపడి ఈ నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించారు. తెలంగాణ సమాజానికి జవాబు చెప్పాలన్నారు. కేసీఆర్... రేవంత్ రెడ్డి సేమ్ టు సేమ్ అంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి అస్సలు తేడా లేదని ఎద్దేవా చేశారు. సెప్టెంబర్ 17పై సీఎం రేవంత్ రెడ్డి మాట మార్చటం సిగ్గుచేటన్నారు. ఆరు గ్యారంటీలను డైవర్ట్ చేయటానికే హైడ్రా పేరుతో డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. ప్రజా పాలన దినోత్సవం కాదని... విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపాలని డిమాండ్ చేశారు. రైతులను నడ్డి విరచటమే కాంగ్రెస్ ప్రజ పాలన అంటూ వ్యాఖ్యలు చేశారు. నిరుద్యోగులను మోసం చేయటమే కాంగ్రెస్ ప్రజాపాలన అని విమర్శించారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కొట్టుకోవటమే ప్రజాపాలన అని అన్నారు. విదేశాల్లో భారతదేశంపై రాహుల్ గాంధీ వ్యాఖ్యలు సిగ్గుచేటన్నారు. టెర్రరిస్టులతో రాహుల్ గాంధీకి సంబంధాలున్నాయని ఆరోపించారు. ఎలక్షన్ కమిషన్ బీజేపీ కంట్రోల్‌లో ఉంటే 500 ఎంపీ సీట్లు గెలుచుకునేవాళ్ళమని తెలిపారు. సిక్కులను ఊచకోత కోసిందే రాహుల్ గాంధీ కుటుంబం అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ విరుచుకుపడ్డారు.

## హైకోర్టులో తెలంగాణకు ఊరట

మొదటి పేజీ తరువాయి

విద్యుత్ కొనుగోలు బిడ్‌లో తెలంగాణ డిస్కమ్‌లు పాల్గొనకుండా నేషనల్ డిస్పాచ్ సెంటర్ అడ్డుకుంది. రూ.261 కోట్ల బకాయిలు చెల్లించాలని పవర్ గ్రిడ్ ఫిర్యాదు చేసింది. గురువారం ఉదయం నుంచి తెలంగాణ డిస్కంలను విద్యుత్తు కొనుగోలుకు బిడ్లు వేయకుండా పవర్ ఎక్స్ఛేంజీలు నిలిపివేశాయి. విద్యుత్ కొనుగోలు బిడ్‌లో పాల్గొనకుండా అడ్డుకున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. ట్రాన్స్ కో-జెన్ కో సీఎండీ రోనాల్డ్ రాస్ వాదనల కోసం హైకోర్టుకు వెళ్లారు. విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం నేషనల్ లోడ్ డిస్పాచ్ సెంటర్ నిర్ణయంపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వాన్ని విద్యుత్ బిడ్డింగ్‌కు అనుమతించాలని ఎన్ఎల్‌డీసీని ఆదేశించింది. దీంతో విద్యుత్ కొనుగోలు బిడ్డింగ్‌లో పాల్గొనేందుకు ప్రభుత్వానికి అడ్డంకి తొలగింది. ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్‌ను తెచ్చుకునేందుకు గత ప్రభుత్వం పవర్‌గ్రిడ్ కార్పొరేషన్‌తో విద్యుత్ సరఫరా కోసం కారిడార్‌ను బుక్ చేసింది. ఈ కారిడార్ వివాదం ఇప్పుడు తెలంగాణ డిస్కంల మెడకు చుట్టుకుందని అధికారులు చెబుతున్నారు. గత ప్రభుత్వం కారిడార్లను ముందుగానే బుక్ చేసుకుందని, కేవలం 1000మెగా వాట్ల కారిడార్ సరిపోతుండగా.. అవసరం లేకపోయినా మరో 1000 మెగావాట్ల అడ్వాన్స్ కారిడార్లను బుక్ చేసిందని చెబుతున్నారు. అయితే.. ఛత్తీస్‌గఢ్ కు కరెంటు వచ్చే అవకాశం లేకపోవడంతో ఈ కారిడార్‌ను ప్రభుత్వం సగంలోనే రద్దు చేసింది. అయితే ఈ లోపే జరగాల్సిన నష్టం జరిగిపోయిందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. వాడినా వాడకున్నరూ. 261 కోట్లు పరిహారంగా చెల్లించాలని తెలంగాణ డిస్కమ్‌లకు పీజీసీఐఎల్ నోటీసులు జారీ చేసింది. అవగాహన లేకుండా చేసుకున్న కారిడార్ ఒప్పందం వల్లే ఈ సమస్య తలెత్తిందని అధికారులు చెబుతున్నారు. ఈ వివాదంపై తెలంగాణ డిస్కమ్‌లు ఇప్పటికే సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్‌ను ఆశ్రయించాయి. ఈ వివాదం సీఈఆర్‌సీ పరిధిలో ఉండగా.. పవర్ గ్రిడ్ కార్పొరేషన్ తీసుకున్న నిర్ణయంపై రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో వాదనలు వినిపించనుంది. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కరెంటు కొనుగోలు చేయడంతో రాష్ట్రం భారీగా నష్టపోయిందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. 2600 కోట్ల నష్టం వాటిల్లిందని జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ ఈ విషయమై విచారణ జరిపినప్పుడు అక్కడే ఉన్న విద్యుత్ జేసీ చైర్మన్ రఘు చెప్పిన విషయం తెలిసిందే. ఒప్పందం ప్రకారం ఛత్తీస్‌గఢ్ విద్యుత్ సరఫరా చేయలేదని రఘు తెలిపారు. అనంతరం మరో 1000 మెగావాట్లకు అగ్రిమెంట్ కుదుర్చుకున్నామని, తప్పు తెలిసి రద్దు చేసుకోవాలంటే కుదరలేదని పేర్కొన్నారు.

## సెల్ప్ హెల్ప్ గ్రూపు పథకానికి ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

పాటు మహిళలు 17 రకాల వ్యాపారాలు చేసుకోవడానికి ప్రభుత్వం రుణాలనుమంజూరు చేస్తున్నదని మంత్రి సీతక్క అన్నారు. గురువారం ములుగు మండలం మల్లంపల్లి గ్రామంలోని ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా ఎస్‌హెచ్‌జీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ మహాలక్ష్మి మిల్క్ పార్లర్, కోమలి డిజిటల్ స్టూడియో, బుక్ స్టాల్, జిరాక్స్, ఇంటర్నెట్ సెట్ సెంటర్, సునిత ఎంబ్రాయిడరీ వర్క్స్, శ్రీ వెంకటేశ్వర కిరాణం జనరల్ స్టోర్‌లను ప్రారంభించారు.అలాగే పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ములుగు జిల్లాలో 20 ఎకరాల స్థలంలో సోలార్ ఎ÷-లాంట్ ఏర్పాటు చేసి మహిళలు ఒక అప్పగిస్తా మన్నారు. వడ్డీ లేని రుణాలను తీసుకుంటున్న మహిళలు సకాలంలో అప్పు చెల్లించాలని, తిరిగి పెద్ద మొత్తంలో అప్పు కోరిన మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ములుగు జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి అన్ని పార్టీల నాయకులు ముందుకు రావాలన్నారు.

## బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అత్యాచార ఘటనలు

న్యూఢిల్లీ,సెప్టెంబర్12 : బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అత్యాచార ఘటనలు రోజురోజుకు పెరిగిపోతున్నా ఆ పార్టీ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని లోక్‌సభపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. మధ్యప్రదేశ్‌లో ట్రైనీ ఆర్మీ మహిళపై జరిగిన అత్యాచార ఘటనను ఉద్దేశిస్తూ ఆయన ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. 'ట్రైనీ ఆర్మీ అధికారులపై దాడి, వారి స్నేహితురాలిపై అత్యాచారం సమాజాన్ని సిగ్గుపడేలా చేసింది. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో శాంతిభద్రలు కరవయ్యాయి. మహిళలపై రోజురోజుకు పెరుగుతోన్న నేరాలపట్ల బీజేపీ ప్రదర్శిస్తోన్న ప్రతికూల వైఖరి ఆందోళన కలిగిస్తోంది. అధికార యంత్రాంగం వైఫల్యం వల్లే నేరస్థులు ఇలాంటి పనులకు పూనుకుంటు న్నారు. ఈ నేరాలు అమ్మాయిల స్వేచ్ఛ, ఆకాంక్షలకు అడ్డంకిగా మారతాయి. దేశ జనాభాలో సగ భాగమైన ఆడపిల్లలపై ఇలాంటి ఘటనలు జరుగుతున్నా.. ఇంకా ఎంతకాలం కళ్లుమూసుకొని ఉంటారని రాహుల్ ప్రశ్నించారు. మధ్యప్రదేశ్‌కు చెందిన ఆర్మీ అధికారులు మోవ్ ఆర్మీ కాలేజీలో శిక్షణ పొందుతున్నారు. అధికారులు ఇద్దరూ మధ్యాహ్న సమయంలో మహిళా స్నేహితులతో కలిసి ఛోటీ జామ్‌లోని ఫైరిరగ్ రేంజ్‌కు వెళ్లారు. అయితే వారిని అకస్మాత్తుగా 8 మంది వ్యక్తులు పిస్టల్స్, కత్తులు, కర్రలతో చుట్టుముట్టారు. డబ్బు, నగలు, వస్తువులు దోచుకోవడానికి వచ్చిన దుండగులు ఇద్దరు ట్రైనీ అధికారులను దారుణంగా కొట్టారు. ఒక ఆఫీసర్‌ని, ఒక మహిళను బందీలుగా మార్చుకున్న దుండగులు.. మరో అధికారిని, ఒక మహిళను వదిలిపెట్టి రూ.10 లక్షలు తీసుకొచ్చి బందీలుగా ఉన్నవారిని విడిపించుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో వారి చెర నుంచి బయటపడ్డ ఆర్మీ అధికారి వేగంగా తన ఆర్మీ యూనిట్ వద్దకు వెళ్లి విషయాన్ని కమాండింగ్ అధికారికి చెప్పారు.

# కమ్యూనిస్టు దిగ్గజం సీతారాం ఏచూరి కన్నుమూత

మొదటి పేజీ తరువాయి

చదివారు. 1969 నాటి తెలంగాణ ఉద్యమంలో ఆయన ఢిల్లీ వేదికగా చురుగ్గా పాల్గొన్నారు. 1974లో స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ)లో చేరారు. ఆ మరుసటి ఏడాది సీపీఐ (మార్క్సిస్ట్) పార్టీలో చేరారు. 1975 ఎమర్జెన్సీ సమయంలో ఆయన జేఎన్‌యూ విద్యార్థిగా ఉన్నారు. ఆ సయయంలో ఆయనను కూడా అరెస్ట్ చేశారు.

సీతారాం ఏచూరి వ్యక్తిగత జీవితం విషయానికొస్తే... మొదటి భార్య పేరు ఇంద్రాణి మజుందార్. ఆమె ప్రముఖ విద్యావేత్త, వామపక్ష కార్యకర్త, స్త్రీవాద ఉద్యమకారిణి వీణా మజుందార్ కుమార్తె. ఇక, ప్రముఖ మహిళా జర్నలిస్టు సీమా చిస్తీని సీతారాం ఏచూరి రెండో వివాహం చేసుకున్నారు. ఆయనకు ముగ్గురు సంతానం కాగా... ఒక కుమార్తె ఎడింబరో వర్సిటీలో ప్రొఫెసర్. ఓ కుమారుడు పాత్రికేయుడు కాగా, మరో కుమారుడి వివరాలు తెలియాల్సి ఉంది. ఇక, ఉమ్మడి ఏపీకి సీఎస్‌గా వ్యవహరించిన మోహన్ కందా... సీతారాం ఏచూరికి మేనమామ అవుతారు.

### ఏచూరి మృతిపై ప్రముఖుల దిగ్భ్రాంతి
### ఓ ధృవతార రాలిపోయిందని వ్యాఖ్య
### సీతారాం మరణం కలచివేసిందన్న చంద్రబాబు
### మమతా బెనర్జీ, పలువురు కేంద్రమంత్రుల సంతాపం



సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. దేశ రాజకీయాల్లో ఆయన పాత్రను కొనియాడుతూ.. ఆయనతో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొంటూ 'ఎక్స్'లో పోస్టులు పెట్టారు. ఏచూరి మరణం తనను తీవ్రంగా కలచివేసిందని ఏపీ సీఎం, తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. భారత రాజకీయాల్లో ఆయన గౌరవస్థానం పొందారన్నారు. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేసిన మేధావి అని కొనియాడారు. అట్టడుగు వర్గాల ప్రజలతో మంచి అనుబంధం ఉన్న నేత అన్నారు. విశాల దృక్పథంతో కూడిన రాజకీయ చర్చలు పార్టీకి అతీతంగా ఆయనకు గుర్తింపు తీసుకొచ్చాయని తెలిపారు. సీతారాం ఏచూరి మరణం పట్ల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన తనకు మంచి మిత్రుడు, ఆప్తుడన్నారు. ఇకపై ఏచూరితో సుదీర్ఘ చర్చలను కోల్పోతానంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఏచూరి మన దేశం పట్ల లోతైన అవగాహన ఉన్న నేత 'ఐడియా ఆఫ్ ఇండియా'కు రక్షకుడిగా పేర్కొన్నారు. ఈ విషాద సమయంలో ఏచూరి కుటుంబ సభ్యులు, స్నేహితులు, అనుచరులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఏచూరి మరణం పట్ల బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఒక ప్రముఖ పార్లమెంటేరియన్ అని.. అలాంటి గొప్ప నేత మరణం జాతీయ రాజకీయాలకు తీరని లోటు అన్నారు. ఆయన కుటుంబానికి, స్నేహితులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఏచూరి మరణం దిగ్భ్రాంతిని కలిగించింది. ఆయన మరణం దేశ రాజకీయాలకు తీరని లోటు. ఏచూరి నిష్ణాతుడైన రాజకీయవేత్త, ఆలోచనాపరుడు. ప్రజా ప్రయోజనాల కోసం ఆయన పునరంకితమయ్యారని జార్ఖండ్ సిఎం హేమంత్ సోరెన్ అన్నారు.

మనోరు జనత
తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in
శుక్రవారం 13 సెప్టెంబర్ 2024


## జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

### ఢిల్లీ జర్నలిస్టులతో సిఎం రేవంత్ రెడ్డి



న్యూఢిల్లీ,సెప్టెంబర్ 12 : జర్నలిస్టుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలకు ఢిల్లీ తెలుగు జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు. .ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న తెలుగు జర్నలిస్టులు న్యూ ఢిల్లీలో పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంతర్ రెడ్డి ని గురువారం కలిశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలకు గాను ఢిల్లీ జర్నలిస్టుల బృందం ఈ సందర్భంగా సీఎం రేవంతరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సీఎంతో జరిగిన ఆత్మీయ సమావేశంలో పాత్రికేయుల ఇండ్లు, హెల్త్ కార్డ్స్, అక్రిడేషన్ల గురించి చర్చించారు. ముఖ్యంగా మీడియా అకాడమీకి రూ. పదికోట్లు ప్రకటించినందుకు జర్నలిస్టుల ప్రతినిధి బృందం హర్షం వ్యక్తం చేసింది. జర్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం పునరుద్ఘాటించారు. జర్నలిస్టుల సంక్షేమం, భద్రత కోసం తగిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. వ్యవస్థలో జర్నలిస్టులు కీలకమని, బాధ్యతాయుతమైన రిపోర్టింగ్‌కు తమ సహకారంఎప్పుడూ ఉంటుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## విపక్షానికే పిఎసి ఛైర్మన్ పదవి

### ఢిల్లీలో సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్య

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12 : పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్ పదవి ప్రతిపక్షానికే ఇచ్చామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. దిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ చివరి రోజు భారాస సభ్యుల సంఖ్యను ప్రకటించారు.. 38 మంది అని ప్రకటించినప్పుడు ఎందుకు అభ్యంతరం చెప్పలేదని ప్రశ్నించారు. 2019 నుంచి అక్బరుద్దీన్ పీఏసీ ఛైర్మన్‌గా ఎలా ఉంటారు? కాంగ్రెస్ ప్రతిపక్షంగా ఉంటే ఎంఐఎంకు పీఏసీ ఛైర్మన్ పదవి ఎలా ఇచ్చారు? బతకడానికి వచ్చినోళ్ల ఓట్లు కావాలి కానీ, వాళ్లకు సీట్లు ఇవ్వొద్దా?బతకడానికి వచ్చినోళ్లు అంటూ కౌశిక్ చేసిన వ్యాఖ్యలు సరికాదు. పార్టీ ఫిరాయింపులపై చట్టం కఠినంగా ఉంటే మంచిదే. కోర్టు తీర్పులు మాకే మేలు చేస్తాయని సీఎం రేవంత్ అన్నారు.

## ఉప ఎన్నికలు వచ్చినా గెలుపు కాంగ్రెస్‌దే

### పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్య

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 12 : తెలంగాణలో ఉపఎన్నికలు రాబోతున్నాయంటూ జోరుగా ప్రచారం జరుగుతున్న వేళ...ఈ ప్రచారంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. రాష్ట్రంలో ఉప ఎన్నికలు వచ్చే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఒకవేళ వచ్చినా కాంగ్రెస్ ఖాతాలోనే చేరుతాయని టీపీసీసీ చీఫ్ తేల్చిచెప్పారు. గురువారం ఢిల్లీలో ఏఐసీసీ చీఫ్ ఖర్గేను మహేష్ కుమార్ కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... 60 ఏళ్ళు రాజకీయాల్లో ఉన్న మహానాయకుడు ఏఐసీసీ అధ్యక్షుడిగా ఉన్నారని.. ఖర్గేను కలిసి ఆశీస్సులు తీసుకున్నానని అన్నారు. అన్ని వర్గాలను కలుపుకొని కాంగ్రెస్ బలోపేతానికి పనిచేయాలని ఖర్గే సూచన చేశారన్నారు. కాంగ్రెస్ కార్యకర్త మొదలుకొని సీనియర్ నాయకులను కలుపుకొని వచ్చే ఎన్నికల్లో ఇప్పుడు వచ్చిన స్థానాలకంటే ఎక్కువ సాధించి మళ్ళీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా పనిచేయబోతున్నామన్నారు. మంత్రివర్గ విస్తరణ గురించి సీఎం, ఏఐసీసీ పెద్దలు మాట్లాడారని.. వారే నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. కొత్త కమిటీ ఏర్పాటు అయ్యేంత వరకు పాత కమిటీలు పనిచేస్తాయన్నారు. బాధ్యతలు చేపట్టాక కొత్త కార్యవర్గంపై అధిష్టానంతో చర్చలు జరుపుతానని చెప్పారు. ప్రజలు నమ్మకంతో కాంగ్రెస్‌కు అధికారాన్ని ఇచ్చారని.. సమన్వయంతో పనిచేస్తున్నామని తెలిపారు. కమిటీల్లో అన్ని సామాజికవర్గాలకు సముచిత ప్రాధాన్యత ఉంటుందన్నారు. పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు సమయం ఇచ్చిందని... మరికొంతమంది పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కేటీఆర్ సవాళ్ళను పట్టించుకునే స్థితిలో లేరని... ప్రతిపక్ష పాత్ర ఇస్తే దాన్ని కూడా సమర్ధవంతంగా నిర్వహించే స్థితిలో లేరని విమర్శించారు. వర్షాలతో ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే కేసీఆర్, కేటీఆర్ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. అలాగే అరికపూడి గాంధీ సాంకేతికంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అని.. సాంకేతికంగా ఆయనకు పీఏసీ చైర్మన్ ఇచ్చామని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వెల్లడించారు.

## ఖమ్మంలో కేంద్రబృందం పర్యటన

### మున్నేరు ప్రాంతంలో ఇళ్ల పరిశీలన

ఖమ్మం,సెప్టెంబర్ 12 : ఖమ్మం నగరంలో కేంద్ర బృందం గురువారం ఉదయం పర్యటించింది. బొక్కల గడ్డ, జలగం నగర్, మోతీ నగర్, ప్రకాష్ నగర్, దంసలాపురం ప్రాంతాలలో కేంద్ర బృందం పర్యటించింది. మున్నేరు వరద కారణంగా నష్టపోయిన ఇళ్లను బృందం సభ్యులు పరిశీలించారు. రెండు బృందాలుగా మున్నేరు వరద ప్రాంతాలను కేంద్ర బృందం సభ్యులు పరిశీలించారు. నష్టపోయిన వరద బాధితులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నష్టపోయిన కుటుంబాలకు అండగా ఉంటామని కేంద్ర బృందం హామీ ఇచ్చింది. జలగం నగర్ నుంచి కోదాడ కేంద్ర బృందం బయలుదేరింది. కేంద్ర బృందానికి వరదనష్టం వివరాలను జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్, నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య తెలియజేశారు. ఖమ్మం జిల్లాలో మున్నేరు వరద బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందే. భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. దాదాపు పదిరోజుల పాటు జిల్లా ప్రజలను మున్నేరు వణికించింది. గ్రామాలకు గ్రామాలు వరద నీటిలోని ఉండిపోయాయి. వెంటనే ముంపు ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలను ప్రభుత్వం ముమ్మరం చేసింది. మున్నేరు వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వారికి ఆహారం, తాగునీరు, వైద్యసాయాన్ని అందించారు. వరద ముంపు ప్రాంతాల్లో అధికార, ప్రతిపక్ష నేతలు పర్యటించి అక్కడి పరిస్థితిని తెలుసుకున్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ముంపు ప్రాంతాల్లో పర్యటించారు.

# మెడికల్ అడ్మిషన్లలో స్థానికత వ్యవహారం

### హైకోర్టు తీర్పుపై సుప్రీంలో ప్రభుత్వం పిటిషన్



న్యూఢిల్లీ,సెప్టెంబర్ 12 : మెడికల్ అడ్మిషన్లకు స్థానికత వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. తెలంగాణ శాశ్వత నివాసులు రాష్ట్రం బయట చదువుకున్నంత మాత్రాన స్థానిక రిజర్వేషన్ వర్తించదన్న ప్రభుత్వ నిబంధనను కొట్టివేస్తూ ఇటీవల తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. తెలంగాణలో చదువుకోలేదన్న కారణంతో ఎంబీబీఎస్, బీడీఎస్ అడ్మిషన్ నిరాకరించరాదని హైకోర్టు ఆదేశాల్లో పేర్కొంది. ఈ క్రమంలో హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం పిటిషన్‌ను దాఖలు చేసింది. ఈ కేసును వెంటనే విచారణకు స్వీకరించాలని ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం వద్ద తెలంగాణ తరఫు న్యాయవాది మెన్షన్ చేశారు. త్వరగా విచారణకు తీసుకుంటామని సీజేఐ ధర్మాసనం వెల్లడించింది. కాగా... తొమ్మిదో తరగతి నుంచి వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో చదివిన వాళ్లే.. రాష్ట్రంలో వైద్య విద్యకు స్థానిక కోటాలో అర్హులంటూ ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధనలపై హైకోర్టు కీలక తీర్పునిచ్చింది. తెలంగాణలో శాశ్వత నివాసితులకు ఈ నిబంధన వర్తించదని పేర్కొంటూ.. 'తెలంగాణ మెడికల్ అండ్ డెంటల్ కాలేజెస్ అడ్మిషన్ రూల్స్-2017'కు జీవో 33 ద్వారా ప్రభుత్వం తెచ్చిన సవరణ, రూల్ 3(ఏ)ని పునర్నిర్వచించింది. శాశ్వత నివాసులు కేవలం రెండేళ్లు ఇతర రాష్ట్రాల్లో చదువుకుంటే.. స్థానికులు కాకుండా పోరని అభిప్రాయ పడింది. శాశ్వత నివాసులైన విద్యార్థులను గుర్తించి, వారికి మెడిసిన్ కౌన్సెలింగ్‌లో అవకాశం కల్పించాలని ఆదేశించింది. కేసు పూర్వాపరాల్లోకి వెళ్తే.. తెలంగాణలో వైద్యవిద్యలో అడ్మిషన్లకు ప్రభుత్వం 2017లో నిబంధనలను రూపొందించింది. అయితే.. విభజన చట్టంలో పేర్కొన్న పదేళ్ల గడువు ఈ ఏడాది జూన్ 2తో ముగియడంతో.. ఆ నిబంధనలకు సవరణలను తీసుకొస్తూ.. సర్కారు జూలై 19న జీవో 33ని తీసుకుని వచ్చింది. దీని ప్రకారం.. తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్ సెకండియర్ వరకు వరుసగా తెలంగాణలో చదివిన వాళ్లే స్థానికులు అని రూల్ 3(ఏ)లో నిర్వచించింది. అయితే.. ఇంటర్‌తోపాటు నీట్ కోచింగ్, ఇతరత్రా కారణాల వల్ల వేరే రాష్ట్రాల్లో చదివిన తెలంగాణ శాశ్వత స్థానికులైన విద్యార్థుల పాలిట ఈ నిర్వచనం శరాఘాతంగా మారింది. సొంత రాష్ట్రంలో స్థానికులు కాకుండా పోవడంపై 130 మందికి పైగా విద్యార్థులు హైకోర్టును ఆశ్రయించారు. 53 వేర్వేరు పిటిషన్లను దాఖలు చేశారు. తెలంగాణ స్థానికులమే అయినా.. కేవలం ఒకట్రెండేళ్లు ఇతర రాష్ట్రాల్లో చదివినంత మాత్రాన ఎంబీబీఎస్, బీడీఎస్ ప్రవేశాలకు కాంపిటెంట్ కోటాలో 85శాతం సీట్లకు మమ్మల్ని అనర్హులుగా ప్రకటించడం చెల్లదని కోర్టుకు వివరించారు. పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావుల ధర్మాసనం సుదీర్ఘ విచారణ చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం, కాళోజీ వైద్య విశ్వవిద్యాలయం తరఫున అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి, ఎ.ప్రభాకర్‌రావు వాదనలను వినిపించారు. 'ఏపీ పునర్విభజన చట్టంలో పేర్కొన్న పదేళ్ల గడువు ముగియడంతో.. తెలంగాణ లోకల్ ఏరియాగా ఉంటుంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ స్థానికులకు స్థానిక కోటా సీట్లు దక్కేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. దాంతో రూల్స్ సవరించాం. తెలంగాణ శాశ్వత నివాసితులకే స్థానిక రిజర్వేషన్ దక్కడం రాష్ట్ర ప్రభుత్వ విధాన నిర్ణయం' అని పేర్కొన్నారు.

## సిజెఐ చంద్రచూడ్ నివాసంలో వినాయక పూజ

### ప్రధాని మోడీ హాజరు కావడంపై విమర్శలు



న్యూఢిల్లీ,సెప్టెంబర్12 : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నివాసంలో జరిగిన వినాయక పూజలో ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొన్నారు. సిజెఐ ఇంటికి వెళ్లిన ప్రధాని మోడీపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. న్యాయమూర్తులు ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినట్టేనని ప్రముఖ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ తెలిపారు. ప్రశాంత్ తన ట్విట్టర్‌లో ట్వీట్ చేశారు. ప్రైవేట్ మీట్ కోసం సిజెఐ చంద్రచూడ్ తన నివాసానికి మోడీని అనుమతించడం మంచిది కాదు అని, ఇలాంటి సమయంలో న్యాయవ్యవస్థపై ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్తాయని భూషణ్ పేర్కొన్నారు. సిజెఐ ఇంట్లో జరిగిన గణపతి పూజలో ప్రధాని మోడీ పాల్గొన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సిజెఐ ఇంటికి ప్రధాని వెళ్లడం ఎంత వరకు సరైందని నెటిజన్లు నిలదీస్తుండగా మరికొందరు సమర్థిస్తున్నారు. సిజెఐ ఇంట్లో ప్రధాని పూజలో పాల్గొనడం తప్పుడు సంకేతాలు ఎలా అవుతాయని మరికొందరు కామెంట్లు చేస్తున్నారు.

## తాను ఎక్కడా డ్రగ్స్ తీసుకోలేదు: నటి హేమ

హైదరాబాద్,సెప్టెంబర్ 12 : తాను ఎక్కడా డ్రగ్స్ తీసుకోలేదని సినీ నటి హేమ తెలిపారు. బెంగళూరు పోలీసుల ఛార్జిషీట్‌లో తన పేరు వచ్చినట్టు తెలిసిందన్నారు. తాను డ్రగ్స్ తీసుకున్నట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధమని వ్యాఖ్యానించారు. ఛార్జిషీట్ తనకు వచ్చిన తర్వాత స్పందిస్తానన్నారు. డ్రగ్స్ రిపోర్ట్‌లో తనకు నెగిటివ్ వచ్చిందని ఛార్జిషీట్‌లో దాఖలు చేశారని తెలిసిందని చెప్పారు. ఎండిఎంఎ డ్రగ్స్ తాను తీసుకోలేదని నటి హేమ పేర్కొన్నారు. బెంగళూరు రేవ్ పార్టీ కేసులో పోలీసులు కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు.రేవ్ పార్టీలో మొత్తం 88 మంది పాల్గొన్నారని, ఇందులో కొందరు డ్రగ్స్ తీసుకున్నారని ఛార్జిషీట్‌లో వెల్లడించారు. తెలుగు నటి హేమ కూడా డ్రగ్స్ తీసుకున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే నిందితులపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు ఛార్జిషీట్‌లో తెలిపారు. రేవ్ పార్టీ నిర్వహణలో హేమ కీలకంగా వ్యవహరిం చినట్లు గతంలోనే పోలీసులు తెలిపారు. తాజాగా ఈ కేసుకు సంబంధించి 1,086 పేజీల చార్జిషీట్‌ను కోర్టులో ప్రొడ్యూస్ చేశారు. దీంతో నటి హేమ స్పందించారు.

## తమిళనాడులో దుర్ఘటన

### రెఫ్రిజిరేటర్ పేలి ఇద్దరు మృతి

చెన్నై,సెప్టెంబర్ 12 : లేడీస్ హాస్టల్‌లో గురువారం రెఫ్రిజిరేటర్ పేలి ఇద్దరు మృతి చెందగా, మరో ఇద్దరు గాయపడ్డారు. ఈ సంఘటన గురువారం తెల్లవారు జామున జరిగిందని ఆ సమయంలో హాస్టల్ లోని వారు నిద్ర పోతున్నారని మధురై జిల్లా కలెక్టర్ ఎం.ఎస్. సంగీత వెల్లడించారు. మృతులు పరిమళ, శరణ్య . మదుర సమాచార సాంకేతిక మంత్రి పి. త్యాగరాజన్ బాధితులకు ప్రత్యామ్నాయ వసతి కల్పించడంతో పాటు ప్రభుత్వ పరంగా సహాయం అందిస్తామని చెప్పారు. తాత్కాలిక వసతిలో హాస్టల్ వారిని, గాయపడిన బాధితులను మంత్రి కలుసుకుని పరామర్శించారు. ఈ హాస్టల్‌కు లైసెన్సు లేదని, పాతభవనంలో హాస్టల్ నడుపుతున్నారని , ఈ పాత భవనాన్ని కూల్చివేయడానికి గత ఏడాది యజమానికి నోటీస్ జారీ చేసినట్టు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ సంఘటనపై దర్యాప్తు జరుగుతోంది. జిల్లా లోని మొత్తం హాస్టళ్లను తనిఖీ చేయాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## మంత్రి సంధ్యారాణి కాన్వాయ్‌లో ప్రమాదం

### ముగ్గురు గన్‌మెన్లతో పాటు ఐదుగురికి గాయాలు

విజయనగరం,సెప్టెంబర్ 12 : ఏపీ మంత్రి సంధ్యారాణికి తృటిలో పెను ప్రమాదం తప్పిపోయింది.. విజయనగరం జిల్లా రామభద్రపురం సమీపంలోని భూసాయవలస వద్ద మంత్రి సంధ్యారాణి కాన్వాయ్‌లోని ఎస్కార్ట్ వాహనానికి ప్రమాదం సంభవించింది.. జాతీయ రహదారిపై వెళ్తున్న సమయంలో.. ఎస్కార్టు వాహనం టైరు పేలిపోయింది. దీంతో అదుపు తప్పిన వాహనం.. ఓ వ్యాన్‌ను ఢీ కొట్టింది. ఈ ఘటనలో వ్యాన్‌లో ఉన్న ముగ్గురుతోపాటు ఇద్దరు గన్‌మెన్లకు.. మొత్తం ఐదుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి.. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని చెబుతున్నారు.. వెంటనే క్షతగాత్రులను జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు మంత్రి సంధ్యారాణి.. మెంటాడ మండలం తమ్మి రాజుపేట గ్రామానికి వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది.. మెంటాడ మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడి తల్లి మరణించడంతో పరామర్శించడానికి బయల్దేరి వెళ్లారు మంత్రి సంధ్యారాణి.. కానీ, భూశాయవలస ? ఆరికతోట మధ్యలో మంత్రి కాన్వాయ్ లో ఈ ప్రమాదం చోటు చేసుకుంది

## తమిళనాడులు పూర్తి కావచ్చిన పాంబన్ వంతెన

### 2న ప్రారంభించనున్న ప్రధాని మోడీ

చెన్నై,సెప్టెంబర్ 12 : రామనాథపురం జిల్లా పాంబన్ వద్ద రూ.535 కోట్లతో నిర్మించిన రైల్వే వంతెన పనులు ఈ నెలాఖరులో పూర్తికానున్నాయి. దీంతో అక్టోబరు 2న ప్రధాని నరేంద్రమోదీ ఈ వంతెనను ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో ఆగ్నేయ దిశగా బంగాళాఖాతంలో పాక్ జలసంధి ప్రాంతంలో పాంబన్ రైల్వే వంతెన ఉంది. రామేశ్వరం దీవిని భారత భూభాగంతో కలిపుతూ 1914లో ఆ రైల్వే వంతెన ప్రారంభించారు. రైల్వే వంతెన దిగువన పడవలు, నౌకలు సులువుగా వెళ్లేలా వంతెన మధ్యలో పట్టాలు ఇర-ువైపులా పైకి లేచే విధంగా హైడ్రాలిక్ లిఫ్ట్‌యంత్రాలు ఏర్పాటు చేశారు. 2.05 కి.మీల. పొడవైన ఈ రైల్వే వంతెన దేశంలోనే అతి పొడవైనదిగా పేరుగడించింది. 1964లో పాంబన్ దీవిలో భారీ తుఫాన్ కారణంగా రైల్వే వంతెన బాగా దెబ్బతింది. ఆ తర్వాత రైల్వే ఇంజనీరింగ్ సాంకేతిక నిపుణులు ఆ వంతెనకు మరమ్మతులు చేశారు. 1988లో పాంబన్ రైల్వే వంతెనకు చేరువగా పొడవైన రహదారి వంతెన నిర్మించారు. అప్పటివరకూ మండపం ప్రాంతానికి రామేశ్వరానికి రైల్వే వంతెనే ప్రధాన రహదారిగా ఉండేది. ప్రస్తుతం ఈ రైల్వే వంతెన 110 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో తరచూ స్థిరత్వాన్ని కోల్పోతున్నట్లు అధికారులు గమనించారు. రైల్వే వంతెనలో కొన్ని చోట్ల బీటలు వారాయి. ఈ పరిస్థితుల్లో పాత వంతెనకు పక్కనే కొత్తగా రైల్వే వంతెన నిర్మించేందుకు కేంద్ర రైల ్వే మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. తొలివిడతగా రూ.250 కోట్లు విడుదల చేసి, 2019 మార్చి ఒకటి ప్రధాన నరేంద్రమోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శంకుస్థాపన చేశారు. ఆగస్టు11న భూమి పూజతో పనులు ప్రారంభయ్యాయి. అప్పట్లో 2021 సెప్టెంబర్‌లోగా ఈ కొత్త రైల్వే వంతెన నిర్మాణం పూ-ర్తవుతుందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే పాంబన్ సముద్ర ప్రాంతంలో తరచూ ఏర్పడే అలల ఉధృతి, తుఫాన్లు తదితర వాతావరణ మార్పులు, ఇవే కాకుండా కరోనా లాక్‌డౌన్ తోడవటంతో నిర్దేశిత కాలంలోగా రైల్వే వంతెన పనులు పూర్తికాలేదు. ప్రాజెక్టు ప్రణాళికా వ్యయం కూడా రూ.535 కోట్లకు పెరిగింది. రైల్ వికాస్ నిగమ్ సంస్థ ఈ రైల్వే వంతెన నిర్మాణ పనులు చేపట్టింది. అదే సమయంలో పాత పాంబన్ రైల్వే వంతెనలో నౌకలకు దారివిడిచే ప్రాంతం వద్ద లిఫ్ట్ యంత్రాల్లో సాంకేతిక లోసం ఏర్పడటంతో 2023 డిసెంబర్ నుంచి రామేశ్వరానికి రైళ్ల రాకపోకలు పూర్తిగా నిలిపివేశారు. రామేశ్వరానికి వెళ్లే రైళ్లన్నింటినీ మండపం, రామనాథపురం వరకు మాత్రమే నడుపుతున్నారు. కొత్తగా నిర్మించిన పాంబన్ రైల్వే వంతెన పొడవు 2.078 మీటర్లు. సముద్రంలో 333 కాంక్రీట్ పునాదులు నిర్మించారు. 101 స్తంభాలతో ఈ రైల్వే వంతెన నిర్మాణం త్వరలో పూర్తి కానుంది. ఈ కొత్త రైల్వేవంతెనపై ఒకే సారి రెండువైపులా రైళ్లు నడిచేలా డబల్ ట్రాక్ వేస్తున్నారు. ప్రస్తుతం పట్టాల ఏర్పాటు పనులు చురుకుగా సాగుతున్నాయి. ఈ రైల్వే వంతెన దిగువగా నౌకలు, పడవలు సులువుగా వెళ్లేందుకు వీలుగా వంతెన మధ్యలో 27 మీటర్ల ఎత్తుతో హైడ్రాలిక్ లిఫ్ట్ యంత్రాలు కూడా అమర్చారు. ఈ రైల్వే వంతెనపై అక్టోబర్ 2 నుండి రైళ్ల రాకపోకలు ప్రారంభమయ్యే అవకాశాలున్నాయని దక్షిణ రైల్వే జనరల్ మేనేజర్ ఆర్ఎన్ సింగ్ ప్రకటించారు. కాగా అక్టోబర్ 2వ తేదీన ప్రధాని నరేంద్రమోదీ ఈ రైల్వే వంతెనను ప్రారంభిస్తారని కేంద్రప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఆ మేరకు అధికారికంగా ప్రకటన వెలువడాల్సి వుంది.

# ఇషాన్ సంచలన ఇన్నింగ్స్..



దేశవాళీలో ప్రతిష్టాత్మకమైన దులీప్ ట్రోఫీలో యువ వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ శతకంతో చెలరేగాడు. అనంతపురం వేదికగా ఇండియా-బీతో జరుగుతున్న మ్యాచ్‌లో అద్భుత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకుంటున్నాడు. 120 బంతుల్లో సెంచరీ అందుకున్నాడు. 14 ఫోర్లు, రెండు సిక్సర్లతో విజృంభిస్తున్నాడు. గాయం కారణంగా దులీప్ ట్రోఫీ తొలి రౌండ్‌కు దూరమైన ఇషాన్ కిషన్ రెండో రౌండ్‌లో ఇండియా-సీ తరఫున బరిలోకి దిగాడు. కుదురుకున్న సహచరులు స్వల్పవ్యవధిలోనే వరుసగా వెనుదిరిగి.. ప్రత్యర్థి పైచేయి సాధిస్తున్న తరుణంలో క్రీజులోకి అడుగుపెట్టిన ఇషాన్ కిషన్ ధనాధన్ ఇన్నింగ్స్‌తో విజృంభించాడు. 48 బంతుల్లో హాఫ్ సెంచరీ బాదాడు. ఆ తర్వాత కాస్త స్పీడ్ తగ్గించినా నిలకడగా పరుగులు సాధించి మూడంకెల స్కోరు అందుకున్నాడు. దులీప్ ట్రోఫీలో ఇషాన్ కిషన్ మొదట ఇండియా-డీ జట్టుకు ఎంపికయ్యాడు. కానీ బుచ్చిబాబు టోర్నమెంట్‌లో అతను గాయపడ్డాడని, ఇషాన్ స్థానంలో సంజు శాంసన్‌ను బీసీసీఐ ఎంపిక చేసింది. బంగ్లాదేశ్‌తో తొలి టెస్టుకు సెలక్ట్ అయిన ఆటగాళ్లు జట్లను వీడటంతో మంగళవారం అప్‌డేటెడ్ టీమ్స్ జాబితాను విడుదల చేసింది. దీనిలో ఇషాన్ కిషన్ పేరు లేదు. కానీ అతను సీ జట్టు తరఫున ఇవాళ బరిలోకి దిగాడు. కాగా, టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ఇండియా-సీకి ఆదిలోనే చుక్కెదురైంది. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. పరుగు కోసం ప్రయత్నిస్తూ రుతురాజ్ చీలమండలానికి గాయమైంది. ఈ దశలో బ్యాటింగ్‌కు వచ్చిన రజత్ పటిదార్ (40బీ 67 బంతుల్లో, 8 ఫోర్లు) మరో ఓపెనర్ సాయి సుదర్శన్ (43బీ 75 బంతుల్లో, 8 ఫోర్లు)తో కలిసి ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. అయితే వీరిద్దరు అర్ధశతకాల చేరువవుతున్న క్రమంలో ముకేశ్ కుమార్, నవదీప్ సైని చెరో వికెట్ తీసి దెబ్బకొట్టారు. దీంతో ఒక్క పరుగు వ్యవధిలోనే పటిదార్, సుదర్శన్ వెనుదిరిగారు. ఈ స్థితిలో క్రీజులోకి వచ్చిన ఇషాన్ కిషన్.. ఇంద్రజిత్ (62 నాటౌట్‌బీ 123 బంతుల్లో, 6 ఫోర్లు) స్కోరుబోర్డు ముందుకు నడిపిస్తున్నాడు. ప్రస్తుతం ఇండియా-సీ 64 ఓవర్లకు 272/2 స్కోరు చేసింది.

## ఆస్ట్రేలియాతో 28 పరుగుల తేడాతో ఇంగ్లండ్ ఓటమి




ఆస్ట్రేలియాతో నిన్న జరిగిన టీ20 మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టు 28 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. తద్వారా మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆసీస్ 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా.. ట్రావిస్ హెడ్ (23 బంతుల్లో 59బీ 8 ఫోర్లు, 4 సిక్సర్లు) ఊచకోత కోయడంతో 19.3 ఓవర్లలో 179 పరుగులకు ఆలౌటైంది. ఆసీస్ ఇన్నింగ్స్‌లో మాథ్యూ షార్ట్ (41), జోష్ ఇంగ్లిస్ (37) ఓ మోస్తరు పరుగులు చేశారు. ఇంగ్లండ్ బౌలర్లలో లివింగ్‌స్టోన్ 3, జోఫ్రా ఆర్చర్, సకీబ్ మహమూద్ తలో 2, సామ్ కర్రన్, ఆదిల్ రషీద్ చెరో వికెట్ పడగొట్టారు. ఆసీస్ బౌలర్లు సమిష్టిగా రాణించడంతో 19.2 ఓవర్లలో 151 పరుగులకు ఆలౌటైంది. సీన్ అబాట్ 3, హాజిల్‌వుడ్, జంపా చెరో 2, బార్ట్‌లెట్, గ్రీన్, స్టోయినిస్ తలో వికెట్ పడగొట్టారు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో లివింగ్‌స్టోన్ (37), ఫిలిప్ సాల్ట్ (20), సామ్ కర్రన్(18), జోర్డన్ కాక్స్ (17), జేమీ ఓవర్టన్ (15), సాకిబ్ మహమూద్ (12) మాత్రమే రెండంకెల స్కోర్లు చేయగలిగారు. ఇరు జట్ల మధ్య రెండో టీ20 సెప్టెంబర్ 13న జరుగుతుంది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ టీమ్ హ్యాట్రిక్ వికెట్లు తీసింది. ఆసీస్ ఇన్నింగ్స్ 18వ ఓవర్ చివరి రెండు బంతులకు.. 19వ తొలి బంతికి ఇంగ్లండ్ బౌలర్లు వికెట్లు తీశారు. 18వ ఓవర్‌లో సీన్ అబాట్, జేవియర్ బార్ట్‌లెట్‌లను జోఫ్రా ఆర్చర్.. 19వ ఓవర్ తొలి బంతికి కెమరూన్ గ్రీన్‌ను సాకిబ్ మహమూద్ ఔట్ చేశారు. ఈ ముగ్గురూ క్లీన్ బౌల్డ్ కావడం? గమనార్హం. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఓడినప్పటికీ ఇదొక్కటే చెప్పుకోదగ్గ ప్రదర్శన. ఆసీస్ ఆటగాడు ట్రావిస్ హెడ్ తన సహజ సిద్దమైన హిట్టింగ్‌తో ఇంగ్లండ్ బౌలర్లను భయపెట్టారు. హెడ్.. సామ్ కర్రన్ వేసిన ఓ ఓవర్‌లో ఏకంగా 30 పరుగులు రాబట్టాడు. ఇందులో మూడు ఫోర్లు, మూడు సిక్సర్లు ఉన్నాయి. హెడ్.. ఆసీస్ తరఫున అంతర్జాతీయ టీ20ల్లో ఒకే ఓవర్‌లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడిగా రికార్డుల్లోకెక్కాడు. హెడ్ కంటే ముందు పాంటింగ్, డేనియల్ క్రిస్టియన్, ఆరోన్ ఫించ్, మిచెల్ మార్ష్ ఒకే ఓవర్‌లో 30 పరుగులు బాదారు.

## సచిన్ రికార్డును ఆంగ్లేయులు అధిగమిస్తే మంచిదా?

### మైకేల్ వాన్ పై సునీల్ గవాస్కర్ ఫైర్

ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జో రూట్‌ను కొనియాడుతూ ఆ దేశ మాజీ ఆటగాడు మైకేల్ వాన్ చేసిన వ్యాఖ్యలను భారత దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ తీవ్రంగా తప్పుపట్టాడు. టెస్టు క్రికెట్‌కు ఇప్పుడు వచ్చిన దుస్థితి ఏంటని ప్రశ్నించాడు. ఓ ఆంగ్లేయుడు సచిన్ రికార్డును అధిగమిస్తే సుదీర్ఘ ఫార్మాట్ ఎలా మెరుగవుతుందని భావిస్తున్నారని మండిపడ్డాడు. "గత 50 ఏళ్ల అనుభవంతో నేను ఓ విషయం చెప్పగలను. తమ జట్టు రాణించప్పుడు భారత అభిమానులే కాదు, ఏ జట్టు అభిమానులు అయినా నిశ్శబ్ధంగా ఉంటారు. విదేశాల్లో భారత్ బాగా రాణిస్తున్నప్పుడు అక్కడ శబ్దాలు వినిపిస్తుంటే, అది చాలా దూరం ప్రయాణించిన భారతీయుల మద్దతు అని అర్థం. అంతేకానీ అక్కడి స్థానికులు కాదు. దీని గురించి వ్యాఖ్యాతలు, మీడియా ఎవరైనా ఈసారి మాట్లాడితే.. తమ జట్టు మద్దతుదారులు ఎందుకు రాలేదని మనం ప్రశ్నించాలి" "భారత్‌పై చేసే విమర్శలకు మనం దూకుడుగా సమాధానం చెప్పాలి. అలా చెబితేనే వాళ్లకు అర్థమవుతుంది. టెస్టు క్రికెట్‌లో అత్యధిక పరుగులు, సెంచరీలు సాధించిన సచిన్ టెండూల్కర్ రికార్డును జో రూట్ అధిగమిస్తే టెస్టు క్రికెట్‌కు మంచిదని ఇటీవల ఎవరో చెప్పడం నేను విన్నాను. టెండూల్కర్ రికార్డు సాధించినప్పుడు, ఇప్పుడు.. టెస్టు క్రికెట్‌లో ఏం తేడా ఉంది? ఓ ఆంగ్లేయుడు ఈ రికార్డు సాధిస్తే టెస్టు క్రికెట్ ఎలా మెరుగవుతుంది? మాకు చెప్పండి. ఇది ఏ విధంగా మంచిది? కాస్త దయతో మాకు జ్ఞానోదయం చేయండి" "కొన్ని విచిత్ర కారణాలతో టెస్టు క్రికెట్‌ను బీసీసీఐ ప్రోత్సహించట్లేదని విదేశాల్లో అభిప్రాయం ఉంది. ఇది హాస్యాస్పదమైన భావన. ప్రతి సీజన్‌లో భారత్ స్వదేశంలో లేదా విదేశాల్లో అరడజనుకు పైగా టెస్టు మ్యాచ్‌లు ఆడుతోంది. ఐపీఎల్ భారీ విజయాన్ని సాధించడంతో బీసీసీఐ టెస్టు క్రికెట్‌ను ఆదరించట్లేదని విదేశీ మీడియా చేసే ప్రచారంలో వాస్తవం లేదు" "ఇక జూన్‌లో డబ్ల్యూటీసీ ఫైనల్ జరగనుంది. దీనికి లార్డ్స్ వేదిక కానుంది. గత రెండు సార్లు మేం ఈ డిక్లరేషన్ విన్నాం. కానీ ఫైనల్‌కు ఇంగ్లండ్ చేరుకోలేదని తెలిసిన తర్వాత టైటిల్ పోరు వేదిక సౌతాంప్టన్ లేదా ఓవల్‌కు మారుతుంటుంది. ఇప్పుడు ఇంగ్లండ్ విజయాలు సాధిస్తుంది. ఫైనల్‌కు చేరే అవకాశాలు ఉన్నాయి. ఫైనల్ లార్డ్స్ అన్నారు కదా. పాత సామెత చెప్పినట్లుగా.. ఢిల్లీ (లార్డ్స్) అభి దూర్ హై" అని గవాస్కర్ పేర్కొన్నాడు.


## సెమీస్‌కు దూసుకెళ్లిన భారత హాకీ జట్టు

ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో భారత హాకీ జట్టు జైత్రయాత్ర కొనసాగుతోంది. చైనా వేదికగా జరుగుతున్న ఈ టోర్నీలో హర్మన్‌ప్రీత్ సింగ్ సారథ్యంలోని భారత్ సెమీఫైనల్స్‌కు దూసుకెళ్లింది. గురువారం దక్షిణ కొరియాతో జరిగిన మ్యాచ్‌లో 3-1తో సత్తాచాటి సెమీస్‌కు అర్హత సాధించింది. ఈ టోర్నీలో భారత జట్టుకు ఇది వరుసగా నాలుగో విజయం. తొలి మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు చైనాను 3-0తో ఓడించిన భారత్, రెండో మ్యాచ్‌లో జపాన్‌ను 5-1తో చిత్తు చేసింది. ఇక బుధవారం జరిగిన మూడో మ్యాచ్‌లో మలేషియాపై సంచలన ప్రదర్శన చేసింది. 8-1 తేడాతో మలేసియాను మట్టికరిపించింది. అదే జోరును దక్షిణకొరియాపై కూడా కొనసాగించింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ రెండు గోల్స్‌తో విజయంలో ప్రధాన పాత్ర పోషించాడు. అయితే భారత్ ఖాతా తెరిచింది మాత్రం అరైజీత్ సింగ్ హుందాల్. మ్యాచ్ ప్రారంభమైన కాసేపటికే ప్రత్యర్థి గోల్ పోస్ట్‌లోకి అతను బంతిని పంపాడు. 8వ నిమిషంలోనే గోల్ సాధించి సత్తాచాటాడు. ఒక్క నిమిషం వ్యవధిలోనే హర్మన్‌ప్రీత్ సింగ్ గోల్ కొట్టి భారత్ ఆధిక్యాన్ని రెట్టింపు చేశాడు. 43వ నిమిషంలో హర్మన్ మరో గోల్ సాధించాడు. మరోవైపు ప్రత్యర్థి జట్టు 30 నిమిషంలో ఖాతా తెరిచింది. జిహున్ యాంగ్ పెనాల్టీ కార్నర్ మీదుగా గోల్ కొట్టాడు. కాగా, భారత్ తమ చివరి గ్రూప్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌తో శనివారం తలపడనుంది. ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో ఆరు జట్లు పోటీపడుతున్నాయి. ఈ టోర్నీ రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో నిర్వహిస్తున్నారు. తొలి నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లు సెమీఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి.




## అఫ్గానిస్థాన్-న్యూజిలాండ్ నాలుగో రోజూ ఆట రద్దు

అఫ్ఘానిస్థాన్ అభిమానుల ఆశలకు వరుణుడు మరోసారి నీళ్లు చల్లాడు. నొయిడా వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న ఏకైక టెస్టు నాలుగో రోజు ఆట కూడా రద్దయింది. కనీసం టాస్ కూడా వేసే పరిస్థితి కనిపించట్లేదు. రేపు కూడా ఆట జరగడం అనుమానమే అనిపిస్తోంది. మైదానంలోని ప్రతికూల పరిస్థితులతో మొదటి రెండు రోజులు ఆట కొనసాగని విషయం తెలిసిందే. ఇక మూడో రోజు వర్షం కారణంగా రద్దు అయ్యింది. మంగళవారం రాత్రి నుంచి ఎడతెరపి లేకుండా వర్షం కురవడంతో నిన్నటి ఆటకు అంతరాయం కలిగింది. అయితే గురువారం కూడా వాన కష్టాలు కొనసాగాయి. ఉదయం నుంచి వర్షం పడుతుండటంతో మైదానాన్ని కవర్లతో కప్పి ఉంచారు. ఇవాళ ఆటను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. శుక్రవారం కూడా ఆట రద్దయ్యే పరిస్థితి ఉందని అఫిషియల్ బ్రాడ్‌కాస్టర్ ఆండ్రూ లియోనార్డ్ అన్నారు. "వర్షం కారణంగా ఈ రోజు ఆట పూర్తిగా రద్దయింది. ఇక రేపు తిరిగొస్తాం. అయితే వాస్తవానికి రేపు కూడా ఆట జరిగే అవకాశం లేదు. రేపు ఉదయం చాలా త్వరగా మ్యాచ్‌ను వదిలేయడం తప్ప మరో మార్గం లేదనిపిస్తోంది. 2500 టెస్టుల సుదీర్ఘ చరిత్రలో బంతి పడకుండా మ్యాచ్ రద్దయిన ఎనిమిదో మ్యాచ్‌గా ఇది చరిత్రలో నిలుస్తుందని భావిస్తున్నా. వారం రోజులుగా ఇక్కడ 12 సెంటీమీటర్ల వర్షం కురుస్తోంది" అని లియోనార్డ్ పేర్కొన్నారు. టెస్టు ఫార్మాట్ ఆడే అవకాశాలను తక్కువగా పొందుతున్న అఫ్గానిస్థాన్‌కు ఇది చేదు వార్తే. న్యూజిలాండ్ వంటి బలమైన ప్రత్యర్థిని తమ జట్టును ఎదుర్కొనే తీరును చూడాలనుకున్న అఫ్గాన్ అభిమానులకు వరుణుడు వరుసగా షాక్‌లు ఇస్తున్నాడు. మరోవైపు న్యూజిలాండ్‌కు నిరాశలో ఉంది. అఫ్గానిస్థాన్ మ్యాచ్‌తో ఉపఖండ్ పిచ్‌లపై మరింత అనుభవం పెంచుకోవాలనుకున్న కివీస్‌కు చుక్కెదురైంది. శ్రీలంక పర్యటనలో సెప్టెంబర్ 18 నుంచి న్యూజిలాండ్ రెండు టెస్టులు ఆడనుంది. ఆ తర్వాత భారత్ పర్యటనలో అక్టోబర్ 16 నుంచి మూడు టెస్టుల సిరీస్ ఆడనుంది. కాగా, మైదానంలో సరైన వసతులు లేకపోవడంతో తీవ్ర విమర్శలకు ఎదుర్కొన్న బీసీసీఐ.. నొయిడా మైదానానికి న్యూఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం నుంచి అదనపు కవర్లు తెప్పించింది. ఈ కవర్లతోనే దాదాపుగా మైదానం మొత్తాన్ని కప్పారు.



## నెపోటిజం.. నిజమేనంటున్న రకుల్

నెపోటిజం ఈ పదం సినిమా రంగంలో ఎక్కువగా వినిపిస్తుంటుంది. తమ సినిమా ప్రచారంలో భాగంగా ఇంటర్వ్యూల్లో పాల్గొన్న నటులకు తరచూ దానిపై ప్రశ్న ఎదురవుతుంటుంది. తాజాగా నటి రకుల్ ప్రీత్ సింగ్ దీనిపై స్పందించారు. ఎలాంటి సినీనేపథ్యం లేకుండా పరిశ్రమకు వచ్చిన రకుల్.. టాలీవుడ్, బాలీవుడ్‌లలో స్టార్ హీరోల సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. కానీ, తన కెరీర్‌లో నెపోటిజం కారణంగా ఎన్నో అవకాశాలు కోల్పోయినట్లు తాజాగా తెలిపారు. ఏ విషయం గురించైనా నిర్మొహమాటంగా మాట్లాడే రకుల్.. బంధుప్రీతిపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'పరిశ్రమలో నెపోటిజం ఉన్నమాట వాస్తవం. నేను దీని కారణంగా అవకాశాలు కోల్పోయాను. అవి నాకు దక్కలేదని బాధ పడలేదు. ఆ సినిమాలు నన్ను ఉద్దేశించినవి కాదని ముందుకుసాగాను. నా తండ్రి సైన్యంలో పనిచేసేవారు. ఆయన సలహాలు, అనుభవం నాకు ఎన్నో నేర్పాయి. చిన్నచిన్న వాటి గురించి ఆలోచించను. అవకాశాలు కోల్పోవడం జీవితంలో ఓ భాగం. నాకు దక్కని వాటి గురించి ఆలోచించి సమయం వృథా చేసుకోను. ఏం చేస్తే నేను వ్యక్తిగతంగా ఎదుగుతానో దానిపై శ్రద్ధ పెడతాను. ఒక స్టార్ కిడ్‌కు లభించినంత సులభంగా మిగతా వారికి ఛాన్స్‌లు రావు. అదంతా వారి తల్లిదండ్రుల కష్టం' అని రకుల్ వివరించారు. ప్రస్తుతం అజయ్‌దేవగణ్ జంటగా రకుల్‌ప్రీత్ సింగ్ 'దే దే ప్యార్ దే 2'లో నటిస్తున్నారు. విజయవంతమైన 'దే దే ప్యార్ దే'కి కొనసాగింపుగా అన్షుల్ శర్మ దీన్ని తెరకెక్కిస్తున్నారు.



## దేవర మూవీ సెన్సార్ పూర్తి

### 2 గంటల 57 నిమిషాల 58 సెకన్ల రన్‌టైమ్

ఎన్టీఆర్ హీరోగా దర్శకుడు కొరటాల శివ తెరకెక్కించిన చిత్రం 'దేవర'. పార్ట్ 1 ఈ నెల 27న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. నిడివి: 2 గంటల 57 నిమిషాల 58 సెకన్లు. ఇటీవల బాక్సాఫీసు ముందుకొచ్చిన పలు చిత్రాల నిడివి దాదాపు 3 గంటలు ఉండటం గమనార్హం. కంటెంట్ బాగుంటే రన్‌టైమ్ ఎంతున్నా ప్రేక్షకుల ఆదరణ దక్కుతుందనే విషయాన్ని 'కల్కి' (180.56 నిమిషాలు), 'సరిపోదా శనివారం' (2: 50 గంటలు)లాంటి చిత్రాలు మరోసారి నిరూపించాయి. 'జనతా గ్యారేజ్' తర్వాత ఎన్టీఆర్- కొరటాల శివ కాంబోలో తెరకెక్కిన సినిమా కావడంతో ముందు నుంచీ ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. విజువల్స్ అద్భుతంగా ఉంటాయని, చివరి 40 నిమిషాలు సినిమాలో హైలైట్ అంటూ ముంబయిలో జరిగిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఎన్టీఆర్ అంచనాలు రెట్టింపు చేశారు. ఈ సినిమాతో జాన్వీ కపూర్ టాలీవుడ్‌లోకి వస్తున్నారు. సైఫ్ అలీఖాన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. నార్త్ అమెరికాలో అత్యంత వేగంగా టికెట్ల ప్రీ సేల్ ద్వారానే వన్ మిలియన్ డాలర్ల మార్క్‌ను చేరిన సినిమాగా 'దేవర' నిలిచిన సంగతి తెలిసిందే. ట్రైలర్ కూడా రిలీజ్ కాకముందే ఈ ఘనత సాధించిన తొలి భారతీయ చిత్రంగా రికార్డు నెలకొల్పింది.

## కీర్తి సురేష్ మూవీ.. ఈసారి ఏం జరుగుతుందో?

స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్.. లేడీ ఓరియెంటెడ్ సినిమాలు చేస్తూ దూసుకుపోతున్న విషయం తెలిసిందే. గత ఏడాది తెలుగులో దసరాతో వచ్చి మంచి హిట్ అందుకున్న అమ్మడు.. ఆ తర్వాత మెగాస్టార్ చిరంజీవి భోళాశంకర్ లో కనిపించింది. ఇప్పటి వరకు మరో టాలీవుడ్ చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. ప్రస్తుతం తమిళంలో కన్నివేడి, రివాల్వర్ రీటా సినిమాల్లో నటిస్తోంది. త్వరలో బాలీవుడ్ లోకి బేబీ జాన్ మూవీతో ఎంట్రీ ఇవ్వనుంది కీర్తి.రీసెంట్ గా పొలిటికల్ కామెడీ మూవీ రఘు తాతతో కీర్తి సురేష్ ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఫ్యామిలీ మ్యాన్ వెబ్ సిరీస్ రైటర్ సుమన్ కుమార్ దర్శకత్వం వహించిన ఆ సినిమా.. ఆగస్టు 15వ తేదీన థియేటర్లలో విడుదలైంది. కేజీఎఫ్ ఫేమ్ హెూంబలే ఫిల్మ్స్ నిర్మించిన రఘుతాత మూవీ.. మరికొద్ది గంటల్లో ఓటీటీలోకి వచ్చేయనుంది. తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో జీ5 ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. అయితే రఘు తాత మూవీలో కీర్తి సురేష్ యాక్టింగ్ కు మంచి మార్కులు పడగా.. సినిమా మాత్రం అనుకున్న స్థాయిలో మెప్పించలేకపోయింది. చెప్పాల్సిన పాయింట్ ను డైటరెక్టర్ సరిగ్గా ప్రజెంట్ చేయకపోవడంతో హిట్ స్టేటస్ అందుకోలేకపోయింది. దీంతో మూవీ రిలీజ్ అయ్యాక.. ఎక్కడా ఎలాంటి టాక్ వినిపించలేదు. ఎప్పుడు థియేట్రికల్ రన్ కంప్లీట్ అయిందో కూడా తెలియదు. మూవీ రిలీజ్ కు ముందు కూడా బజ్ క్రియేట్ అవ్వలేదు. కేజీఎఫ్, కాంతార వంటి బ్లాక్ బస్టర్ హిట్లను రూపొందించిన హెూంబలే ఫిల్మ్స్.. రఘు తాత నిర్మించడంతో సినిమాపై కొందరు మూవీ లవర్స్ మాత్రం అంచనాలు పెట్టుకున్నారు. కానీ సినిమా వాటిని అందుకోలేకపోయింది. మూవీ విషయంలో ట్రోల్స్, కామెంట్స్ రావడం పక్కన పెడితే.. రఘు తాత సినిమాను ఆడియన్స్ పూర్తిగా రిజెక్ట్ చేసేశారు. దీంతో మంచి టాలెంట్ ఉన్న కీర్తికి ఇది బాధపెట్టే విషయమే. అలా కీర్తి సురేష్ ఖాతాలోకి ఫ్లాప్ చేరింది. అయితే ఇప్పుడు ఓటీటీలోకి రఘు తాత మూవీ రాబోతోంది. థియేటర్లలో నిరాశపరిచిన పలు సినిమాలు.. ఓటీటీలో మాత్రం మంచి రెస్పాన్స్ అందుకుంటూ ఉంటాయి. మెసేజ్ ఓరియెంటెడ్ మూవీ అయిన రఘు తాత సెప్టెంబర్ 13వ తేదీ నుంచి ఓటీటీ లవర్స్ కు అందుబాటులోకి రానుంది. మరి ఈ సినిమా.. ఓటీటీలో ఎలాంటి రెస్పాన్స్ అందుకుంటుందో తెలియాలంటే వేచి చూడాలి.



EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com